ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
అనంతపురం
జిల్లా వార్తలు
బుధవారం 10 జూలై 2024





దేనిలో చేరాలబ్బా..!

- బీటెక్‌లో ఏ కోర్సు మంచిది?
- ఇంజనీరింగ్ కళాశాలల ఎంపికపై సందిగ్ధత
- పరిశ్రమల అనుసంధానం, ప్లేస్‌మెంట్స్‌పై దృష్టి



ప్రస్తుత పోటీ ప్రపంచంలో తల్లిదండ్రులు వారి పిల్లల కెరీర్ డెవలప్‌మెంట్‌కు అనువైన విద్యాభ్యాసంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలోనే ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ పూర్తిచేయించిన తల్లిదండ్రులు వారి పిల్లలచే జేఈఈ, ఈఏపీసెట్ రాయించి ఇంజనీరింగ్ కోర్సులకు ఏ కళాశాలలు బాగుంటాయన్న ఆలోచనలు చేస్తున్నారు. జేఈఈలో ఉత్తమ ర్యాంకులు వచ్చిన వారు ఐఐటీ, ఎన్ఐటీకు వెళ్తున్నారు. ఈ ప్రక్రియ ప్రారంభమై జోసా కౌన్సెలింగ్ మూడో రౌండ్‌కూడా పూర్తి అయింది. సెకెండ్ ఆప్షన్‌గా ఈఏపీసెట్‌కు ప్రాధాన్యం ఇస్తున్నారు. కౌన్సెలింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకుని వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవడానికి రాయలసీమలో, ఏపీలో ఎక్కడెక్కడ ఇంజనీరింగ్ కళాశాలలు, ఏఏ వర్సిటీలు బాగున్నాయనే అంశంపై ఆరాతీస్తున్నారు.

-అనంతపురం సెంట్రల్

ఏది బాగుంటుంది..?

బీటెక్ ఇంజనీరింగ్ పూర్తికాగానే తమ పిల్లలకు మంచి ప్యాకేజీతో ఉద్యోగం రావాలని తల్లిదండ్రులు ఆకాంక్షిస్తారు. అయితే ఏ కళాశాలలో చదివిస్తే వారి లక్ష్యాన్ని చేరుకుంటారో అలాంటి కళాశాలల ఎంపికపై దృష్టి సారించాలని సీనియర్ ప్రొఫెసర్లు సూచిస్తున్నారు. పాఠ్యాంశాలు, స్పెషలైజేషన్‌లను ముఖ్యంగా పరిగణలోకి తీసుకోవాలి. కొలువులకు అనుగుణంగా రూపొందించే పాఠ్యాంశాలను అభ్యసిస్తే ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూల్లో ప్రతిభ కనబరిచే అవకాశాలుంటాయని చెబుతున్నారు. అందుకు సంబంధిత కళాశాలలు పరిశ్రమలతో ఒప్పందాలు(ఎంఓయూ) చేసుకుని ఉండాలి. తద్వారా బీటెక్ చివరి సంవత్సరంలోనే క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వీలుంటుంది. వీటితోపాటు ఆయా కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్ బలంగా ఉండాలి. సమాజంలో వారు వివిధ రంగాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఉద్యోగ అవకాశాలపై అవగాహన కలిగి ఉంటారు. వారి సలహాలు, సూచనలు తీసుకున్న కళాశాలలు తదనుగుణంగా మార్పులు చేపడుతాయి. ముఖ్యంగా బీటెక్ చదివేందుకు కళాశాల స్థానం, పర్యావరణం విద్యార్థులకు నచ్చినప్పుడే ప్రశాంతంగా ఫీలౌవుతారు. మౌలిక సదుపాయాలు, సౌకర్యాలున్న కళాశాలలవైపు మొగ్గుచూపుతారు. ఈనేపథ్యంలోనే పలు కళాశాలలు అక్రిడిటేషన్‌లు, ర్యాంకింగ్‌లంటూ జోరుగా ప్రచారాలు సాగిస్తున్నాయి. వాస్తవానికి కళాశాలలను సందర్శిస్తే వాటి సామర్థ్యమేంటో తెలుసుకోవచ్చని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. పై అంశాలు ఎంతబాగున్నా సామర్థ్యంగల అధ్యాపకులు లేకుంటే విద్యాభ్యాసం చక్కగా సాగదు. అర్హత, అనుభవమున్న అధ్యాపకులను నియమించుకున్న కళాశాలల్లో చదివే విద్యార్థులకు తిరుగుండదని పేర్కొంటున్నారు. నచ్చిన కళాశాలలపై పలువురి అభిప్రాయాలను స్వీకరించి, సమీక్షించుకోవచ్చునని సూచిస్తున్నారు.



ఈఏపీసెట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

కళాశాలల చరిత్ర తెలుసుకోండిలా..

అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసీటీఈ) https://www.aicteindia.org/ వెబ్‌సైట్‌ను సందర్శిస్తే.. కళాశాలల చరిత్రను తెలుసుకోవచ్చునని సీనియర్ ప్రొఫెసర్‌లు చెబుతున్నారు. మాండేటరి డిస్క్లోజర్ టాబ్‌లో కెళ్తే.. సంబంధిత కళాశాల సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చు. ఎన్ని భవనాలున్నాయి. ఎంత ఏరియా ఉంది. లైబ్రరీ సైజెంత, ఎన్ని పుస్తకాలున్నాయి. ఎన్ని జర్నల్స్ ఉన్నాయి. ఎన్ని కంప్యూటర్ సెంటర్లున్నాయి. వాటిలో ఎన్నికంప్యూటర్లు, ఏఏ సాఫ్ట్‌వేర్‌లు అందుబాటులో ఉన్నాయి. వర్క్‌షాప్, లేబొరేటరీలు ఎలా ఉన్నాయి? వాటిలో ఉన్న ఎక్విప్‌మెంట్, ఫ్యాకల్టీ ఎంత మంది ఉన్నారు? వారి క్వాలిఫికేషన్, ప్లేస్‌మెంట్స్, ప్యాకేజీలు, క్రీడా మైదానముందా? తదితర వివరాలన్నీ ఈ మాండేటరీ డిస్క్లోజర్‌లో ఉంటాయి. వీటిని చూసుకోవాలి. చేరాలనుకుంటున్న బ్రాంచ్‌కు ఎన్‌బీఏ గుర్తింపు చూసుకోవాలి. ఎంత మంది పీహెచ్‌డీ అర్హతగల అధ్యాపకులున్నారు. వీరిలో ఎంత మంది ప్రొఫెసర్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లున్నారు. మొత్తం సిబ్బంది ఎంత? విద్యార్థి, అధ్యాపకుల శాతం ఎంత? వంటి అంశాలన్నీ సరిచూసుకోవాలని సూచిస్తున్నారు. ఇలా ఐదు, ఆరు కళాశాలలను షాట్‌లిస్ట్ చేసుకోవాలి. అంచానకు వచ్చిన తరువాత కళాశాలను సందర్శించి సీనియర్ స్టూడెంట్స్, ఫ్యాకల్టీతో మాట్లాడాలి. అనంతరం చేరాల్సిన కళాశాల ఎంపికను చేసుకోవాలి. ఈ జాగ్రత్తలు పాటిస్తే మంచి కళాశాలలో చేరే అవకాశముంటుందని నిపుణులు చెబుతున్నారు

ఇష్టమైన బ్రాంచ్‌ను ఎంపిక చేసుకోవాలి



విద్యార్థికి ఇష్టమున్న బ్రాంచ్‌ను ఎంపిక చేసుకోవడంలో తడబాటు ఉండకూడదు. కళాశాల బ్రాండ్ ఇమేజ్‌ను చూసుకోవాలి. చదువుకున్న అంశాలకు అనుసంధానంగా టెక్నాలజీపై పట్టు సాధించాలి. బీటెక్ ద్వారా కోరుకున్న ప్లేస్‌మెంట్ రాకపోయినా నిరాశ పడకూడదు. గేట్ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధిస్తే ఐఐటీ, ఎన్ఐటీలో ఎంటెక్ చేయవచ్చు. ప్రస్తుతం నేను టీసీఎస్‌లో పనిచేస్తున్నా.

- ఆదిత్య వర్ధన్, మెకానికల్ ఇంజనీరింగ్, జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల

ప్రాక్టీస్ అవసరం



బీటెక్‌లో ఏ బ్రాంచ్ తీసుకున్నా యాటిట్యూడ్ రీజనింగ్, ప్లేస్‌మెంట్ మాక్ టెస్ట్‌లపై ప్రాక్టీస్ చేయడం అవసరం. ప్లేస్‌మెంట్‌కు వెళ్లే ముందు కొన్ని మాక్ టెస్ట్‌లు రాయడం ద్వారా తప్పిదాలను గుర్తించవచ్చు. ఇంజనీరింగ్‌కు అవసరమైన కోర్ సబ్జెక్టులను ఆకలింపు చేసుకోవాలి. సీఎస్, సివిల్, మెకానికల్ ఇలా ఏ బ్రాంచ్‌లోనైనా కోర్ ప్రధానం. నేను ఢిల్లీలోని అల్ట్రాటెక్‌లో పనిచేస్తున్నా.

- జయసింహ, సివిల్ ఇంజనీరింగ్, జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల

గుర్తింపు ఉన్న కళాశాల మేలు



గుర్తింపున్న కళాశాలలను ఎంపిక చేసుకోవడం ద్వారా క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటా యి. బీటెక్‌లో ఏ బ్రాంచ్ తీసుకున్నా మంచి ఉద్యోగం సాధించాలన్న ఆకాంక్ష ప్రతిఒక్కరికి ఉంటుంది. అమ్మాయిలను కంప్యూటర్ సైన్స్ మాత్రమే చదివించాలనుకుంటారు. సివిల్, మెకానికల్ వంటి బ్రాంచ్‌ల ద్వారా అనేకమంది అమ్మాయిలు ప్రఖ్యాతి గాంచిన సంస్థల్లో ఉద్యోగాలు పొందారు. నేను ముంబైలో అల్ట్రాటెక్ సంస్థలో పని చేస్తున్నాను.

- మాధవి, సివిల్ ఇంజనీరింగ్, జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల

సీనియర్ల సలహాలు తీసుకోవాలి

బీటెక్ పూర్తిచేసిన సీనియర్లు వివిధ సంస్థల్లో ఉద్యోగాలు పొంది ఉంటారు. ఏఏ రంగాల్లో ప్లేస్‌మెంట్స్ ఉంటాయి. వాటిని పొందాలంటే ఎలాంటి నైపుణ్యాలు అవసరం వంటి సలహాలను సీనియర్లతో తీసుకుంటే సులువుగా ఉద్యోగం వస్తుంది. మా బ్రాంచ్ సీనియర్లు(పూర్వ విద్యార్థులు) బెంగళూరులో సొంతంగా స్టార్టప్ నెలకొల్పారు. వారే కళాశాలకు వచ్చి ఇంటర్వ్యూలు నిర్వహించి మాకు ఉద్యోగాలిచ్చారు.

- అప్స, ఈసీఈ, జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల

స్పష్టత ఉండాలి



విద్యార్థికి ఇష్టమున్న ఏరియా ఏది. సాఫ్ట్‌వేర్ లేదా కోర్ సబ్జెక్టుల్లో ఆసక్తి ఉందా అన్నదానిపై స్పష్టత ఉండాలి. ఎటువంటి కళాశాలను ఎంపిక చేసుకోవాలన్నది ఆలోచించాలి. కళాశాలకైతే ఏఐసీటీఈ అప్రూవల్. డీమ్డ్ యూనివర్సిటీకి అయితే యూజీసీ అనుమతి, ప్రైవేట్ వర్సిటీలకైతే రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు ఉందా? లేదా? చూడాలి. జేఎన్‌టీయూ అనంతపురం, కాకినాడ, విజయనగరం రాష్ట్ర ప్రభుత్వ వర్సిటీలు. వీటికి కాన్‌స్టిట్యూయెంట్(సొంత) కళాశాలతోపాటు అనుబంధ (అఫిలియేషన్) కళాశాలున్నాయి. మరోవైపు ఎస్కేయూ, రాయలసీమ, ఎస్వీ, యోగివేమన వంటి వర్సిటీలకు క్యాంపస్ కళాశాలున్నాయి. డీమ్డ్ యూనివర్సిటీలు సొంతంగా డిగ్రీలను ప్రదానం చేస్తాయి. కళాశాలలైతే సంబంధిత వర్సిటీ డిగ్రీ వస్తుంది. ఈ తేడాను విద్యార్థులు గమనించాలి. డీమ్డ్ యూనివర్సిటీలకు న్యాక్‌లో ఎటువంటి గ్రేడ్ ఉంది, వాటిలో చేరాలనుకున్న బ్రాంచ్‌కు ఎన్‌బీఏ అక్రిడిటేషన్ చూడాలి. ప్రభుత్వ వర్సిటీల్లో ఫీజులు చాలా తక్కువ ఉంటాయి. జేఎన్‌టీయూ అనంతపురంలో ట్యూషన్ ఫీజు రూ.10వేలు మాత్రమే. అఫిలియేషన్ కళాశాలలైతే రూ.40వేల నుంచి రూ.లక్ష వరకు ఉంటుంది. ఎంత ఫీజులు చెల్లించగలమో బేరీజు వేసుకోవాలి.

- సుదర్శన రావు, సీనియర్ ప్రొఫెసర్, జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాల

ఐదేళ్ల కంపు..!

- అన్ని శాఖల్లోనూ అవినీతి
- మున్సిపాలిటీలో కౌన్సిలర్ హవా
- రెవెన్యూలో ఆర్ఐ దోపిడీ
- పారిపోయిన సబ్ రిజిస్ట్రార్లు
- పీఆర్‌లో నాటి మంత్రికి బినామీ

కళ్యాణదుర్గం, జూలై 9: ప్రభుత్వ కార్యాలయాలను వైసీపీ నాయకులు, కార్యకర్తలు భ్రష్టు పట్టించారు. గడిచిన ఐదేళ్ల ఎక్కువశాతం అరాచకశక్తులే రాజ్యమేలాయి. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వివిధ ప్రభుత్వ శాఖల విభాగాల్లో అధికారులకంటే.. అప్పటి అధికార పార్టీ నాయకులే ఎక్కువగా వ్యవహారాలు నడిపించారు. నిధుల మంజూరు, ధ్రువపత్రాలు, తాత్కాలిక ఉద్యోగుల నియామకం.. ఇలా ఏం జరగాలన్నా వైసీపీ నాయకులను అడగాల్సిందే అన్నట్లుగా నడిచింది. అధికారులతో పనిలేకుండా పోయింది. కొందరు అధికారులు సైతం వారితో అంటకాగారు. ప్రభుత్వ ఉద్యోగులం అనే విషయం మరిచిపోయి.. ఆ పార్టీ కార్యకర్తల్లాగా ప్రవర్తించారు. అందినకాడికి దోచుకున్నారు.



కౌన్సిలర్ హవా

కళ్యాణదుర్గం మున్సిపల్ కార్యాలయంలో ఓ కౌన్సిలర్ హవా నడిపాడు. అప్పటి మంత్రి ఉష శ్రీచరణ్‌తో అండ చూసుకుని రెచ్చిపోయాడు. కార్యాలయంలో ఆ కౌన్సిలర్‌దే చెప్పిందే శాసనం అన్నట్లు నడిచింది. కావాల్సిన పనులన్నీ అడ్డదిడ్డంగా చేయించుకున్నాడు. ఇతరుల పనులు ఏవి జరగాలన్న ఆయన కనుసన్నల్లోనే జరిగేలా వ్యవస్థలను ప్రభావితం చేశాడు. కార్యాలయ సిబ్బంది, అధికారుల విధులన్నీ ఆయన చెప్పినట్లే అన్నట్లు నడిచాయి. రోడ్లు, భవనాలు, లే అవుట్లకు అనుమతి కావాలంటే ఆయనను కలవాల్సిందే. అడిగినంత కప్పం కట్టాల్సిందే. మున్సిపల్ కార్యాలయంలో ప్రతి విభాగంలో అతని మనుషులు ఉంటారు. అడిగినంత ముడుపులు చెల్లిస్తే నిబంధనలు వర్తించవన్నట్లుగా కొందరు అధికారులు సైతం అంటకాగారు. ఉద్యోగాలను సృష్టించి, ఒక్కొక్కరి దగ్గర నుంచి రూ.లక్షల్లో వసూళ్లకు పాల్పడ్డాడు. ఆయన వెనుక అప్పటి మంత్రి ఉండటంతో నిజాయతీగా ఉండే అధికారులు సైతం ఏమీ చేయలేకపోయారు.

నమ్మండి.. అధికారే..

రెవెన్యూ శాఖలో పనిచేసిన ఓ ఆర్ఐ.. అప్పటి మంత్రి ఉష శ్రీచరణ్‌కు చేరువగా ఉంటూ.. భూముల వ్యవహారంలో అందిన కాడికి దోచుకున్నాడు. వైసీపీ కార్యకర్తల పనులు రెవెన్యూ శాఖలో చక్కదిద్దడంలో కీలక పాత్ర పోషించాడు. డి-పట్టా భూములు, ప్రభుత్వ భూములు, గాలి మరల భూములు, సోలార్ భూములకు రికార్డులను రాత్రికి రాత్రే సిద్ధం చేసి.. తన స్వామి భక్తిని చాటుకున్నాడు. అప్పటి మంత్రి చేతిలో ఆ ఆర్ఐ కీలుబొమ్మగా వ్యవహరించాడని కార్యాలయ సిబ్బందే చెబుతున్నారు. కంబదూరు, కళ్యాణదుర్గం ప్రాంతాల్లో రూ.కోట్ల విలువ చేసే భూములలో లొసుగులను గుర్తించి.. అక్రమాలకు పాల్పడ్డాడని ఆరోపణలు ఉన్నాయి. ఆ ఆర్ఐ కోట్లకు పడగలెత్తినా.. వెనుక మంత్రి ఉండటంతో ఏ ఒక్కరూ ప్రశ్నించే సాహసం చేయలేదు.

అక్కడ అవినీతి రాజ్యం



కళ్యాణదుర్గం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గడిచిన ఐదేళ్ల అవినీతి రాజ్యమేలింది. ఇక్కడ సబ్ రిజిస్ట్రార్‌గా ఎవరు పనిచేసినా.. వైసీపీ నాయకులకు, ప్రజాప్రతినిధికి రోజువారీ కప్పం కట్టాల్సిందే అన్నట్లు వ్యవహారం నడిచింది. లేకపోతే విధులు నిర్వహించడానికి వీలులేనట్లుగా సమస్యలను సృష్టించేవారు. ఆ విధంగా తమ కనుసైగల్లో కార్యాలయం నడిచేలా చేసుకున్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనతో కార్యాలయాన్ని అవినీతికి నిలయంగా మార్చేశారు. గడిచిన ఐదేళ్లలో పది మందికి పైగా సబ్ రిజిస్ట్రార్లు ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లారంటే.. పరిస్థితి ఎలా ఉండేదో అర్థం చేసుకోవచ్చు. వైసీపీ ప్రజాప్రతినిధుల ఒత్తిడి తట్టుకోలేక కొందరు అవినీతికి అండగా నిలవగా, మరికొందరు తట్టాబుట్ట సర్దుకుని బదిలీపై వెళ్లిపోయారు. కొందరు సబ్ రిజిస్ట్రార్లు వైసీపీ ప్రజాప్రతినిధులకు కప్ప కట్టలేక దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. ఆ స్థాయిలో వైసీపీ నాయకుల ఒత్తిడి ఉండేది. ఇక్కడ పనిచేసే ఓ సబ్ రిజిస్ట్రారు వైసీపీ ప్రజాప్రతినిధుల మాట వినలేదని సస్పెండ్ చేయించారు.

కల్పతరువు... ఉపాధి హామీ

గడిచిన ఐదేళ్ల ఉపాధిహామి పథకం వైసీపీ నాయకులకు కల్పతరువులా మారింది. ఉపాధి నిధులు వైసీపీ నాయకులు జేబుల్లోకి వెళ్లే విధంగా కొందరు అధికారులు పనిచేశారన్న ఆరోపణలు వచ్చాయి. అవెన్యూ ప్లాంటేషన్‌ను వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులకు ఆదాయ వనరుగా మార్చుకునేశారన్న విమర్శలు వచ్చాయి. ఫీల్డ్ అసిసెంట్లు వైసీపీ నాయకులు చెప్పిందే వేదంగా నడుచుకున్నారు. దీంతో కూలీలకు ఉపాధి కల్పించాల్సిన పథకం కాస్తా.. వైసీపీ నాయకుల అక్రమ సంపాదనకు ఉపయోగపడింది.

పంచాయతీ రాజు

పంచాయతీ రాజ్ విభాగంలో పనిచేసే ఓ అధికారి ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆ పార్టీ నాయకులు, అప్పటి మంత్రి ఉష శ్రీచరణ్‌కు బినామీగా మారిపోయారు. ఇది ఆ కార్యాలయ వర్గాలు చెబుతున్న మాట. బాహాటంగానే విమర్శలు వచ్చేలా ఆయన పనిచేశాడు. నియోజకవర్గ కేంద్రంలో సీసీ రోడ్లు, భవనాలు, రోడ్లు.. ఏ పనులు కావాలన్నా, ఆ అధికారి చెప్పినట్లు నడుచుకోవాల్సిందే. మంత్రికి బినామీగా ఆ అధికారి పనిచేస్తూ, అందినకాడికి దోచుకున్నారు.



అక్రమాలతో అజెండా సిద్ధం..!

- రెండు కొత్త ఉద్యోగాలను సృష్టించిన ఘనులు
- నేడు నగరపాలిక కౌన్సిల్ భేటీ
- ఆమోదమా? మాటల యుద్ధమా..?
- సమస్యలపై చర్చ సాగేనా..?

అనంతపురం క్రైం, జూలై 9: అక్రమాలతో అజెండా సిద్ధమైంది. ఓ కొత్త ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం, ఇప్పటికే పనిచేస్తున్న ఒకరికి వేతనం పెంచేందుకు రంగం సిద్ధం చేశారు. అనంతపురం నగరపాలికలో ఈ అక్రమ వ్యవహారానికి కౌన్సిల్ తీర్మానం చేసేలా చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నారు. కార్పొరేటర్లతో తీర్మానం చేసి రెండు ఉద్యోగాలు సృష్టించడానికి సిద్ధమైనట్లు సమాచారం. ప్రస్తుత పాలకవర్గంలో వైసీపీ సభ్యులు ఎక్కువమంది ఉండగా.. టీడీపీ తరఫున ముగ్గురే ఉన్నారు. సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యులుగా టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ హాజరు కానున్న నేపథ్యంలో కౌన్సిల్ సమావేశంపై ఉత్కంఠ నెలకొంది.

చర్చ సాగేనా?

డంపింగ్‌యార్డు, వర్టికల్ గార్డెన్, మొక్కలు, చెట్ల బాగోతం, పారిశుధ్య విభాగంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ల నియామకం తదితర వ్యవహారాలపై చర్చ జరిగే అవకాశముంది. డంపింగ్‌యార్డులో అవకతవకలపై విచారణకు తీర్మానం చేస్తారా..? అనేది చర్చనీయాంశంగా మారింది. ఇదే క్రమంలో పాలకవర్గంలో కీలకమైన మేయర్, డిప్యూటీ మేయర్లకు తెలియకుండానే బిల్లులు పెట్టారా..? అన్న దానిపై స్పష్టత ఇచ్చాకే ముందుకెళ్లాలని కొందరు కార్పొరేటర్లు ప్రశ్నించడానికి సిద్ధమైనట్లు సమాచారం. నగరాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలూ కోకొల్లలు. వాటిపై చర్చ జరుపుతారో..? మాటల యుద్ధమే కొనసాగుతుందో వేచి చూడాల్సిందే.

రెండు కొత్త ఉద్యోగాలు...

పారిశుధ్య విభాగంలో ఔట్‌సోర్సింగ్ నియామకాల్లో ఇష్టారాజ్యంగా మారింది. ఇప్పుడు మరో కొత్త ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం సృష్టించడానికి ఘనులు సిద్ధమయ్యారు. ఓ వ్యక్తి తాగునీటి సరఫరా విభాగంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసేవాడు. అతడు మృతిచెందడంతో ఆ ఉద్యోగం అతడి భార్యకు ఇచ్చారు. ఆమెకు కూడా అనారోగ్యంగా ఉందంటూ ఆమె చిన్నకూతురు బదిలీ వర్కర్ కింద పనిచేసేది. తల్లి మృతి చెందడంతో పెద్దకుమార్తెకు ఉద్యోగం ఇచ్చారు. ఇప్పుడు ఆ చిన్న కుమార్తెకు కొత్తగా ఔట్‌సోర్సింగ్ ఉద్యోగం కట్టబెట్టాలని చూస్తున్నారు. ఇదివరకు తాను ఇక్కడ పనిచేశాననే సాకు చూపనున్నట్లు తెలిసింది. ఆమె పనిచేసింది తల్లిస్థానంలో అన్న విషయాన్ని కప్పిపుచ్చి, ఉద్యోగం కోసం కుట్ర పన్నారు. ఈ ఉద్యోగ వ్యవహారం తెరవెనుక కొందరు వ్యక్తులుండి నడుపుతున్నట్లు తెలుస్తోంది. మరోవ్యక్తి పారిశుధ్య విభాగంలో వర్కర్‌గా నడుం వంచి చెత్త ఊడ్చే పనిచేయాలి. కంప్యూటర్‌పై పరిజ్ఞానంతో ఆఫీసులో కూర్చుని దర్జాగా పని చేస్తున్నాడు. ఇతడిని ఇప్పుడు ఇంజనీరింగ్ విభాగంలోకి చేర్చి అధిక వేతనం వచ్చేలా చేయడానికి రంగం సిద్ధం చేశారు. పైగా అతడిపై అవినీతి ముద్ర ఉంది. ఇప్పటికే సంబంధిత ఫైల్ సిద్ధం చేసిన ఆ ఇంజనీరింగ్ సూపరింటెండెంట్ అనారోగ్యం కారణంతో సెలవుపై వెళ్లాడు. ఈ రెండు అంశాలను కౌన్సిల్ అజెండాలో జోడించారు. తీర్మానం పేరుతో మమ అనిపించి ఆ ఉద్యోగాలు కల్పించి కొందరు జేబులు నింపుకోవడానికి సిద్ధమయ్యారు.

అక్రమాలపై విచారణకు...

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ వారం క్రితం నగరపాలిక అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో డంపింగ్ యార్డులో అక్రమాలపై చర్చ సాగింది. ఆ సమయంలో మేయర్, డిప్యూటీ మేయర్.. అవకతవకలు జరిగాయనీ, విచారణ చేయాలని ఎమ్మెల్యేను కోరారు. బళ్లారి బైపాస్‌లో వర్టికల్ గార్డెన్ అంటూ రూ.75 లక్షల నిధులు ఖర్చు చేశారనే ఆరోపణలున్నాయి. డివైడర్ల మధ్యలో మొక్కలు నాటే పేరుతో ఓ కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా తక్కువ ఎత్తున్న మొక్కలు తీసుకొచ్చి నాటాడు. దాదాపు రూ.60 లక్షల ఈ వర్క్‌లో గోల్‌మాల్ జరిగిందనే ఆరోపణలున్నాయి. పారిశుధ్య విభాగంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ల నియామకంలో పంపకాలు జరిగాయనే విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇంకా కొన్ని బిల్లుల విషయంలోనూ అక్రమాలకు పాల్పడ్డారని మున్సిపాలిటీలో చర్చ సాగుతోంది. వీటిలో ఎన్నింటిపై చర్చిస్తారు? ఎన్నింటిపై విచారణకు కోరుతారనేది చర్చనీయాంశంగా మారింది.

హలో.. నేనే మేయర్.. సహకరించండి..


'హలో... నేనే మేయర్ కావాలనుకుంటున్నా. కాస్త సహకరించండి.. మీకు చేయాల్సింది చేస్తాం' అంటూ కార్పొరేటర్లకు ఫోన్లు వెళ్తున్నాయి. కొందరితో రహస్య మంతనాలు సాగుతున్నాయి. ఇప్పుడు అందరి దృష్టి నగరపాలిక మేయర్ పీఠంపై పడింది. వైసీపీ అధికారం కోల్పోయి, కూటమి ప్రభుత్వం కొలువుదీరడంతో ఒక్కసారిగా సీన్ మారింది. చిత్తూరు కార్పొరేషన్‌లో మేయర్‌తో పాటు వైసీపీ కార్పొరేటర్లు పెద్దమొత్తంలో టీడీపీలోకి చేరడంతో మున్సిపాలిటీలు, కార్పొరేషన్ పాలకవర్గాల్లో కలకలం మొదలైంది. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి ఇదివరకు రెండున్నరేళ్ల గడువు ఉండేది. కాంగ్రెస్ హయాంలో నాలుగేళ్లకు సవరిస్తూ తీర్మాణం చేశారు. దీంతో టీడీపీ హ యాంలో మరోసారి ఆ ఉత్తర్వులను మార్చి ప్రత్యేకంగా జీఓ తీసుకొస్తారనే ప్రచారం సాగుతోంది. అసెంబ్లీలో ఆమోదం పొంది, శాసనమండలిలోనూ ఓకే అయ్యేసరికి మరికొంత కాలం పడుతుంది. అప్పటికి ఏడాది మాత్రమే సమయం ఉంటుందనే వాదనా లేకపోలేదు.

ఆ ముగ్గురు... నగర మేయర్ పీఠంపై కూర్చోడానికి ముగ్గురు కార్పొరేటర్లు ఉవ్విళ్లూరుతున్నారని తెలుస్తోంది. పాలకవర్గంలో కీలకంగా ఉన్న ఓ సభ్యుడు, ఓ యువ కార్పొరేటర్, మరో ఇండిపెండెంట్ అభ్యర్థి ఆ పదవిని ఆశిస్తున్నారట. ఇందుకోసం ఇప్పటికే మంతనాలు చేసినట్లు తెలిసింది. యువ కార్పొరేటర్.. ఇతర సభ్యులతో చర్చలు జరిపినట్లు సమాచారం. పెద్ద మొత్తంలో డబ్బు ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. తనకు డిప్యూటీ మేయర్ ఇస్తేనే తన మద్దతుతోపాటు మరింత మంది కార్పొరేటర్లు వచ్చేలా చేస్తానని ఇదివరకు స్టాండింగ్ కమిటీలో సభ్యుడిగా పనిచేసిన ఓ కార్పొరేటర్ స్పష్టం చేశారట. 50మంది కార్పొరేటర్లున్న నగర పాలక సంస్థలో 48మంది వైసీపీ సభ్యులే. ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులున్నారు. ఇటీవల ముగ్గురు కార్పొరేటర్లు టీడీపీలో చేరారు. మొత్తం ఎక్స్‌అఫీషియో సభ్యులతో కలిపి 32 మందితో బలగం చూపాల్సి ఉంటుంది.

అక్క, ఆమె కుమార్తెపై హత్యాయత్నం

స్థల వివాదమే కారణం

గార్లదిన్నె, జూలై 9: మండలంలోని పెనకచెర్ల గ్రామంలో ఓ స్థల వివాదం బంధువుల మధ్య హత్యాయత్నానికి దారి తీసింది. పోలీసులు తెలిపిన మేరకు.... పెనకచెర్ల డ్యాం గ్రామానికి చెందిన జిలాన్‌బాషా, ఆయన అన్న కుమారుడు అబ్దుల్ రెహమాన్ గ్రామంలో వెల్డింగ్ పని చేస్తూ జీవించేవారు. జిలాన్‌బాషా అక్క మహబూబ్‌బీ కుమార్తె షేకున్‌ను అబ్దుల్ రెహమాన్‌కి ఇచ్చి వివాహం చేశారు. గత కొంతకాలంగా జిలాన్‌బాషాకు, అబ్దుల్ రెహమాన్‌కు భూములు, ఇంటి స్థలం విషయంలో గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలోనే మంగళవారం జిలాన్‌బాషాతో అబ్దుల్ రెహమాన్, మహబూబ్‌బీ, షేకున్ గొడవ పడ్డారు. కోపోద్రిక్తుడైన జిలాన్‌బాషా మహిళలిద్దరిపై గొడ్డలితో దాడి చేసి, తీవ్రంగా గాయపరిచాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ గౌస్‌బాషా సంఘటన స్థలానికి చేరుకుని గొడవపై ఆరా తీశారు. జిలాన్‌బాషాను అదుపులోకి తీసుకుని, గాయపడిన మహబూబ్‌బీ, ఆమె కుమార్తె షేకున్‌లను అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు జిలాన్‌బాషాపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గౌస్‌బాషా తెలిపారు.



అక్కపై గొడ్డలితో దాడిచేస్తున్న జిలాన్‌బాషా

తాగునీటి సమస్య పరిష్కరించండి



అనంతపురం జిల్లాలోని పలు గ్రామాల్లో తాగునీటి సమస్యలు తీర్చాల్సిన అవసరం ఉంది. బోర్లు వేసి నీటి సమస్యల లేకుండా చర్యలు తీసుకోవాలి. ఉవరకొండ, శింగనమల తదితర ప్రాంతాల్లో నీటి ట్యాంకర్లతో నీళ్లు అందిస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టాలి. గతంలో 205 మంది ఎంపీఈఓలను గత ప్రభుత్వం చిత్తూరుకు బదిలీ చేసింది. వాళ్లను తిరిగి వెనక్కు రప్పించి న్యాయం చేయాలి.

- అంబికా లక్ష్మీనారాయణ, ఎంపీ, అనంతపురం


లోపాలు లేకుండా అమలు చేస్తాం



సభలో సమస్యల ప్రస్తావన, వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలి. టీడీపీ అధినేత చంద్రబాబు పింఛన్ల సొమ్ము పెంపుపై ఆయావర్గాల ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీపై ఎలాంటి అనుమానాలు వద్దు. లోపాలు లేకుండా అన్నీ అమలు అయ్యేలా చూస్తాం.

- కాలవ శ్రీనివాసులు, రాయదుర్గం ఎమ్మెల్యే

ఫ్లోరైడ్ సమస్య పై దృష్టి పెట్టండి



నా నియోజకవర్గంలో తీవ్ర నీటి కొరత ఉంది. గత ప్రభుత్వంలో అధికారులు ఏం చేసినట్లు. నేను వచ్చాక పలు చోట్ల బోర్లు కూడా వేయించాను. శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాలో ఫ్లోరైడ్ అధికంగా ఉంది. దానిపై ప్రణాళికాబద్ధంగా అధికారులు ముందుకెళ్లి పరిష్కరించాలి.

- సురేంద్రబాబు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే

జీజీహెచ్‌కు బడ్జెట్ పెంచండి



అనంతపురం జిల్లా కేంద్రంలో ఉండే సర్వజన ఆసుపత్రికి నిత్యం 1200 నుంచి 1300 మంది వస్తున్నారు. రోగులు ఇబ్బంది పడుతున్నారు. సుమారు 600 పడకల మేరకే బడ్జెట్ వస్తోంది. అయితే 1000 బెడ్స్ మేరకు బడ్జెట్ పెంచాలి. సర్వజన ఆసుపత్రి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చూడాలి.

-దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, అనంతపురం ఎమ్మెల్యే

మురుగు కలవకుండా చూడండి



పుట్టపర్తి నుంచి వచ్చే మురుగు చిత్రావతి నదిలో కలుస్తోంది. ఫలితంగా నీళ్లు కలుషితం కావడంతో పాటు డయేరియా వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. చౌటుకుంటపల్లి, సుబ్బరాయపల్లితోపాటు, నల్లమాడలోని పలు గ్రామాల్లో బోర్లు, మోటార్ల సమస్యల వల్ల నీటి ఎద్దడి ఉంది. ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలి. పలు చోట్ల కుక్కకాట్లు ఎక్కువ అవుతున్నాయి. మందులు సమకూర్చండి.

- పల్లె సింధూర, పుట్టపర్తి ఎమ్మెల్యే

పింఛన్ల పెంపు పెద్ద పండుగ





సమావేశంలో పాల్గొన్న టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, హాజరైన జడ్పీటీసీ సభ్యులు

- కొత్త సర్కారుకు జడ్పీ ధన్యవాదాలు
- కృష్ణ నది బోర్డు 'సీమ'లో పెట్టాలన్న ప్రతిపాదనకూ ఆమోదం
- డిప్యూటీ సీఈఓపై చర్యలకు సభ్యుల పట్టు
- ఓఅండ్ఎం బిల్లులు, అక్రమాలపై రభస
- క్యూకట్టిన కొత్త ఎమ్మెల్యేలు, ఎంపీలు
- సభలో పెరిగిన టీడీపీ హవా... వైసీపీ డీలా

అనంతపురం విద్య, జూలై 9: ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఏప్రిల్ నెల నుంచే పెంచి ఆయా వర్గాల పేదలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పెద్ద పండుగ తెచ్చారని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రకటించారు. ఈ మేరకు ప్రభుత్వానికి ధన్యవాద తీర్మానం పంపాలని ప్రతిపాదన తెచ్చారు. ఈ ప్రతిపాదనలను జడ్పీ సభ్యులు బలపర్చి తీర్మానం చేశారు. కృష్ణ రివర్ బోర్డు కార్యాలయాన్ని గత ప్రభుత్వం విశాఖపట్నంలో పెట్టిందని, దాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయాలని మరో ప్రతిపాదన తేగా జడ్పీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీలు దాన్ని బలపరిచి తీర్మానం చేశారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో పదో జడ్పీ సర్వసభ్య సమావేశం మంగళవారం జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు.

టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేల రాకతో కొత్త కళ

సమావేశంలో 2 గంటలపాటు డిప్యూటీ సీఈఓపై చర్యలు, ఓఅండ్ఎం నిధుల ఖర్చు, అధికారుల అవినీతి అంశాలపై రభస జరిగింది. ఆతర్వాత తాగునీరు, వ్యవసాయం, వైద్యం తదితర అంశాలపై చర్చలు ఆసక్తికరంగా సాగాయి. అయితే కొత్త ప్రభుత్వంలో జరిగిన తొలి సమావేశానికి కొత్తగా ఎన్నికైన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు రికార్డు స్థాయిలో పోటెత్తారు. 9 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు సభలో అడుగుపెట్టి ప్రజాసమస్యలపై మాట్లాడారు. మొన్నటి వరకూ కళకళలాడిన వైసీపీ సభ్యులు మొహాలు, గళాలు వెలవెలబోగా...టీడీపీ, బీజేపీ సభ్యులు హవా కొనసాగించారు. జడ్పీ సమావేశం 11.30 గంటలకు ప్రారంభించారు. తొలుత ఇటీవల మరణించిన పెనుకొండ జడ్పీటీసీకి సంతాప సూచకంగా సభ్యులు, అధికారులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ముందుగా వైద్యంపై చర్చ ప్రారంభించాలంటూ జడ్పీ చైర్మన్ గిరిజమ్మ చెప్పగా హిందూపురం ఎంపీ పార్థసారథి కలుగుజేసుకుని కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు, ఎంపీల పరిచయకార్యక్రమం జరగాలన్నారు. ఇందు ఆమె సమ్మతించారు. తర్వాత కొత్త ఎమ్మెల్యేలు, ఎంపీలు సభలో పరిచయం చేసుకున్నారు. తర్వాత టీడీపీ జడ్పీటీసీ ఉమేష్ కొత్త పింఛన్ల పెంపుపై మాట్లాడారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ మైక్ అందుకుని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పిన విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్ము పెంచడం అభినందనీయమన్నారు. ఇంతలో వైసీపీ జడ్పీటీసీలు పింఛన్లు తగ్గిస్తున్నారంటూ మాట్లాడగానే ఎంపీ పార్థసారథి కలుగజేసుకుని అర్హులందరికీ అందేలా చేస్తామన్నారు. మడకశిర ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో రూ.వెయ్యి మాత్రమే పెంచిన మీరా మాట్లాడేది అని ఫైర్ కావడంతో వైసీపీ సభ్యులు గమ్మున కూర్చున్నారు.

నిధుల మళ్లింపుపై ఆగ్రహం

తర్వాత ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ పై సమీక్ష చేశారు. ఎంపీ పార్థసారథి జల్‌జీవన్ మిషన్ కింద జిల్లాకు ఎంత డబ్బులు వచ్చాయంటూ ఆ శాఖ ఎస్ఈని ప్రశ్నించారు. మైనర్ రిపేర్లు కూడా చేయలేదు, అధికారులు ఏం చేశారంటూ ఎమ్మెల్యే రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓఅండ్ఎంకు భారీగా నిధులు మళ్లించారని, కోట్ల రూపాయల అవినీతి జరిగిందంటూ ఎస్ఈ ఎహసాన్ బాషాపై జడ్పీ చైర్‌పర్సన్ మండిపడ్డారు. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, శింగనమల ఎమ్మెల్యే శ్రావణి సైతం దానిపై మాట్లాడుతూ ఆరు నెలల కిందట జరిగితే అప్పుడు అధికారంలో ఉన్న మీ ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. జేజేఎం డబ్బులు ఎంత వచ్చాయని, ఏం చేశారని అడిగారు. దీనికి ఎస్ఈ స్పందిస్తూ... రూ.500 కోట్ల వరకూ మంజూరు చేశారని, రూ.70 కోట్ల వర్కులు చేస్తున్నట్టు చెప్పారు. ఓ అండ్ఎం నిధులు, అధికారుల అక్రమాలపై వైసీపీ సభ్యులు, అధికారుల మధ్యే చర్చ హాట్ హాట్‌గా మారింది. ఆఖరికి కలెక్టర్ కలుగజేసుకుని ఈ నిధుల వినియోగం, అక్రమాలపై తనకు జడ్పీ నుంచి ఎలాంటి నివేదిక రాలేదన్నారు. తాగునీరు అత్యవసరమని, అవసరం మేరకు చెల్లింపు చేసి ఉంటారన్నారు. సీఈఓ కానీ, జడ్పీ చైర్‌పర్సన్ కానీ తన దృష్టికి తేవాల్సి ఉండేదన్నారు. ఈ నిధులపై ఎప్పటికప్పుడు తన దృష్టికి తేవాలని సూచించారు. రెండు గంటలపాటు ఇదే గందరగోళం నెలకొంది. తర్వాత గ్రామాల్లో తాగునీరు, పీహెచ్‌సీలు, వాటితో సిబ్బంది, వసతులు, వ్యవసాయం, నాడు-నేడు పనులు, తదితర అంశాలపై చర్చ సాగింది. టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్ కుమార్

డిప్యూటీ సీఈఓపై చర్యలు ఏవీ?

సమావేశంలో గుడిబండ జడ్పీటీసీ భూతప్ప, రూరల్ జడ్పీటీసీ చంద్ర మాట్లాడుతూ జడ్పీ డిప్యూటీ సీఈఓ లలితాబాయి సభ్యులకు గౌవరం ఇవ్వడం లేదని, అవమానిస్తోందని, ఆమెను సరెండర్ చేస్తూ తీర్మానం చేసినా ఇంతవరకూ చర్యలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. గత కలెక్టర్‌కు చెప్పినా చర్యలు లేవంటూ జడ్పీ చైర్‌పర్సన్ సైతం సభలో ప్రస్తావించారు. సభ్యులకు గౌరవం ఇవ్వకుంటే తప్పనిసరిగా యాక్షన్ తీసుకోవాలని ఎమ్మెల్యే రాజు పేర్కొన్నారు. ఆమెపై చర్యలు తీసుకోవాలన్న వాదనను ఎంపీ పార్థసారథి, ఇతర ఎమ్మెల్యేలు సైతం బలపర్చారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎక్కువ మంది జడ్పీటీసీలకు అన్యాయం జరిగినట్లు వారి మాటల్లోనే అర్థమవుతోందన్నారు. ఇంతలో కాలవ మైక్ అందుకుని జడ్పీ డిప్యూటీ సీఈఓపై జాయింట్ కలెక్టర్‌తో విచారణ చేయించి, చర్యలు తీసుకోవాలన్నారు. దీనికి కలెక్టర్ వినోద్‌కుమార్ స్పందిస్తూ ఈ సమస్య తన దృష్టిలో లేదన్నారు. ఇప్పుడు సభ ద్వారా తన దృష్టికి వచ్చింద కనుక తప్పకుండా విచారన జరిపిస్తానని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధుల పట్ల ప్రొటోకాల్ పాటించేలా ప్రతి సోమవారం జరిగే మీటింగ్‌లో అన్ని శాఖ అధికారులకు ఆదేశాలిస్తానన్నారు.



వైసీపీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్యే రాజు

నిధులు తెస్తాం.. అభివృద్ధి చేస్తాం



వైసీపీ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేశారు. లోకేశ్ పీఆర్ మంత్రిగా ఉన్నప్పుడు భారీగా అభివృద్ధి జరిగింది. గ్రామాల్లో ఎల్ఈడీ లైట్లు పెద్ద ఎత్తున వేశారు. రోడ్లు వేశాం. ఈ ప్రభుత్వంలో పంచాయతీలు, మండల పరిషత్, జడ్పీలను కూడా నిర్వీర్యం చేశారు. వైఎస్ జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వైసీపీ వాళ్లకు మాట్లాడే అర్హత కూడా లేదు. మా నాయకుడు చంద్రబాబు సారథ్యంలో మరిన్ని నిధులు తెస్తాం. మరింత అభివృద్ధి చూపిస్తాం.

- బీకే పార్థసారథి, ఎంపీ, హిందూపురం.

పార్టీలకు అతీతంగా అందిస్తాం



ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్ము పెంపుతో అందరిలో ఆనందం నెలకొంది. సభలో ఎలాంటి గొడవలు చేయరాదు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ భరోసా పింఛన్లు అందిస్తాం. చంద్రబాబు ప్రభుత్వంలో అర్హులందరికీ న్యాయం జరుగుతుంది.

- జేసీ అశ్మిత్‌రెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే

తీర్మానాలు అమలయ్యేలా చూడండి



జడ్పీలో ఒక బీసీ మహిళ అధ్యక్షులుగా కూర్చోవడం అభినందనీయం. ఓ అండ్ ఎం నిధుల్లో అక్రమాలపై అధికారులను సరెండర్ చేయాలంటూ గత సభ్యులు తీర్మానాలు చేశారు. అయినా మళ్లీ అదే అధికారులు ఇక్కడ ఉంటే ఇక తీర్మానాలకు విలువేముంది. సభలో సభ్యులు చేసే తీర్మానాలు సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉంది.

- కందికుంట వెంకటప్రసాద్, కదిరి ఎమ్మెల్యే

నాడు-నేడులో రూ.కోట్ల స్కాం



గత ప్రభుత్వం తీసుకొచ్చిన నాడు-నేడులో రూ. కోట్ల కుంభకోణం జరిగింది. మడకశిరలో 10 వేల సిమెంట్ బస్తాలు మాయం చేశారు. అవసరం ఉందో లేదో తెలుసుకోకుండానే... భారతి, పెన్నా వంటి సిమెంట్ కంపెనీ నుంచి నేరుగా సిమెంట్ బస్తాలు దించేశారు. గత ప్రభుత్వం వైసీపీ నాయకుల కోసం నాడు-నేడు పెట్టినట్లుంది. మడకశిరలో ఇప్పటికీ సచివాలయాలు, ఆర్బీకేల పనులు 70 శాతం వరకూ అసంపూర్తిగానే ఉన్నాయి.

- ఎంఎస్ రాజు, మడకశిర ఎమ్మెల్యే

మందుల కొరత లేకుండా చూడాలి



శింగనమల మండలంలోని పీహెచ్‌సీలో మందుల కొరత లేకుండా చూడండి. ఐవీ ఫ్లూయిడ్స్ సమస్య ఉంది. రోగులను తెచ్చుకోమని చెబుతున్నారు. ఇటీవల నార్పలలో సమస్యను గుర్తించాను. గర్భిణులు ఇబ్బంది పడకుండా చూడండి. అదేవిధంగా బుక్కరాయసముద్రం, పుట్లూరు ఇతర మండలాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడాలి.

- శ్రావణి, శింగనమల ఎమ్మెల్యే

ఉద్యోగాలకు 'సంస్కృతి' విద్యార్థుల ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

పుట్టపర్తి, జూలై 9: విద్యాసంవత్సరంలో ప్రారంభంలోనే సంస్కృతి స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు 16 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. బెంగళూరుకు చెందిన 24/7 ఏఐ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 250 మంది విద్యార్థులు పాల్గొనగా 16 మంది విద్యార్థులు 4.5లక్షల వేతనంతో ఉద్యోగాలకు ఎంపికైనట్లు చైర్మన్ తెలిపారు. సహజంగా సంవత్సరం ముగింపులో క్యాంపస్ సెలక్షన్లు జరుగుతాయని అయితే జూలైలోనే రిక్రూట్ మెంటు నిర్వహించడం శుభపరిణామమన్నారు. ప్రతిఏటా తమ కళాశాల నుంచి అత్యధిక శాతం విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కంపెనీ హెచ్‌ఆర్లు దివ్య, శ్రీకన్య, డీన్ బాలకోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

టీబీ జలాశయంలో 22 టీఎంసీల నీరు



బొమ్మనహాళ్, జూలై 9: తుంగభద్ర జలాశయంలోకి మంగళవారానికి 22.825 టీఎంసీలు చేరాయి. ఇన్‌ఫ్లో మంగళవారం ఉదయానికి 23,079 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 156 క్యూసెక్కులు ఉన్నట్లు అధికారుల వెల్లడించారు. జలాశయంలోకి వరదనీరు హెచ్చుతగ్గులతో వస్తున్న నేపథ్యంలో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

జీప్యాట్‌లో జేఎన్‌టీయూ విద్యార్థుల ప్రతిభ



జాహ్నవి | చరణ్ | ప్రేమలత | హేమంత్

అనంతపురం సెంట్రల్, జూలై 9: ఎంఫార్మసీ కోర్సుల ప్రవేశాలకు నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ టెస్ట్(జీప్యాట్) ఫలితాల్లో జేఎన్‌టీయూ ఓటీపీఆర్ఐ విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో 22మంది విద్యార్థులు జాతీయస్థాయి ర్యాంకులు కైవసం చేసుకుని వర్సిటీ ఖ్యాతిని చాటారు. జాతీయ స్థాయిలో జాహ్నవి 1374, గణేష్ 1650, గురుచరణ్ 1753, ప్రేమలత 2228, హేమంత్ 3098, అనిల్‌కుమార్ 3889, విజ్ఞత 4523 యశ్వంత్ 5352, శ్రీనాథ్ 5789, తబస్సుమ్ 7059, నవీన్ 8100, జగదీశ్వర్ గౌడ్ 8751, మురళీధర్ 9203, చంద్రికాలక్ష్మి 11504, అంచల్ మన్నత్ 13391, మోహన్ 14000, దినేష్ 16112, చరణ్ 1753, ప్రేమలత 2228, కీర్తి 24053, దివ్య 32097, హేమంత్ 3098వ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ దుర్గాప్రసాద్ విద్యార్థులను అభినందించి ఉత్తమ ర్యాంకులు సాధించడం సంస్థకు గర్వకారణమి కొనియాడారు.

చావునీ వదలని సైబర్ నేరగాళ్లు

బెళుగుప్ప, జూలై 9: ఇంటికి పెద్దదిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్న కుటుంబాన్ని సైతం సైబర్ నేరగాళ్లు వదలలేదు. 'నేను డీఎస్పీని మాట్లాడుతున్నా..! మీకు బీమా మంజూరైంద'ని చెప్పి రూ.18500 ఫోన్‌పే చేయించుకుని మోసపుచ్చిన ఉదంతం మండలంలోని నక్కలపల్లిలో వెలుగుచూసింది. బాధితులు తెలిపిన మేరకు.. మూడు రోజుల కిందట రైతు తిప్పేస్వామి(46) గుండెపోటుతో మృతిచెందారు. ఈయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. వీరంతా శోకంలో ఉండగానే మంగళవారం ఓ ఫోన్ వచ్చింది. డీఎస్పీని మాట్లాడుతున్నాననీ, తిప్పేస్వామికి రూ.నాలుగు లక్షలు ఇన్సూరెన్స్ మంజూరైందనీ, బ్యాంకు ఖాతాలోకి జమ చేస్తామనీ, 9611156511 నంబర్‌కు రూ.18500 ఫోన్‌పే చేయాలని తెలిపారు. డీఎస్పీ అని చెప్పడంతో రైతు బంధువైన చిన్నతిప్పేస్వామి నమ్మి ఫోన్‌పే చేశారు. వివరాలు తెలుసుకోవడానికి కొన్ని నిమిషాల అనంతరం ఆ నంబర్‌కు ఫోన్ చేయగా.. పనిచేయలేదు. మరో నంబర్ నుంచి చేసినా స్పందించలేదు. మోసపోయామనీ, న్యాయం చేయాలంటూ బాధితుడు చిన్నతిప్పేస్వామి.. పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

23న సాఫ్ట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 9: జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 23న ఆర్డీటీ స్టేడియంలో జిల్లా బాల, బాలికల జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా సీఈఓ వెంకటేశులు, కార్యదర్శి నాగేంద్ర తెలిపారు. ఆసక్తి, అర్హతగల క్రీడాకారులు జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డు, క్రీడాసామగ్రితో హాజరుకావాలన్నారు. ఎంపికైన జట్లు ఆగస్టు 10 నుంచి తిరుపతిలో నిర్వహించే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొంటాయన్నారు. వివరాలకు సెల్ నంబరు 9849553603ను సంప్రదించాలని కోరారు.

చీనీ కాయలు టన్ను రూ.18వేలు



అనంతపురంరూరల్, జూలై 9: అనంతపురం వ్యవసాయ మార్కెట్‌లో మంగళవారం చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ.18వేలు, కనిష్ఠంగా రూ.10వేలు, సరాసరి రూ.14వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణి కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. మార్కెట్‌కు మొత్తంగా 706టన్నుల చీనీకాయలు వచ్చాయన్నారు.

మలయనూరులో వైసీపీ నాయకుల ఓవరాక్షన్



కళ్యాణదుర్గంరూరల్ సీఐ నాగరాజుపైనే ఎదురుదాడికి దిగుతున్న మాజీ ఎంపీ తలారి రంగయ్య

కుందుర్పి, జూలై 9: మండలంలోని మలయనూరులో పోలీసులపై వైసీపీ నాయకులు ఓవరాక్షన్‌కు దిగారు. రెండు రోజుల నుంచి గ్రామంలో వైసీపీ నాయకుల ఓవరాక్షన్ చేస్తున్న విషయం తెలిసిందే. గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త లక్ష్మీ కాంత్‌పై గత నెలలో టీడీపీ నాయకులు దాడి చేసి గాయపరిచారని, పరామర్శించేందుకు వెళుతున్నామని ఆపార్టీ నాయకులు నానా హంగామా సృష్టించారు. మాజీ ఎంపీ తలారి రంగయ్య, వైసీపీ నాయకులు ఉమామహేశ్వరనాయుడు పెద్ద సంఖ్యలో నాయకులతో కలిసి వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే టీడీపీ నాయకులు సోమవారం వీరందరినీ అడ్డుకుని తలారి రంగయ్య గోబ్యాక్ అంటూ నినాదాలు చేశారు. మంగళవారం కూడా అదే పంథాలోనే వైసీపీ నాయకులు సాగారు. ప్రశాంతంగా ఉన్న మలయనూరు గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని పోలీసులు వారికి ఎంత నచ్చజెప్పినా వినకుండా, గ్రామానికి వెళ్లి తీరుతామంటూ పోలీసులపైనే ఎదురుదాడికి దిగారు. వైసీపీ కార్యకర్త లక్ష్మీకాంత్‌పై దాడి చేయకున్నా చేశారని అనవసర రాద్ధాంతం చేసేందుకు వైసీపీ నాయకులు సిద్ధమయ్యారని టీడీపీ నాయకులు విమర్శిస్తున్నారు. వైసీపీ నాయకుల ఓవరాక్షన్‌కు అడ్డు కట్ట వేసేందుకు మలయనూరు గ్రామంలో మంగళవారం పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డీఎస్పీ శ్రీనివాసులు, ఇద్దరు సీఐలు, ఐదుగురు ఎస్ఐలతో పాటు మరో 20 మందితో భారీ పోలీసు బందోబస్తుతో గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఐదు గురు నాయకులను మాత్రమే వైసీపీ కార్యకర్త లక్ష్మీకాంత్‌ను పరామర్శించేందుకు అనుమతించి, మిగతావారిని అక్కడి నుంచి పంపించేశారు. ఒకే ఒక సాధారణ వ్యక్తిని పరామర్శించేందుకు వైసీపీ నాయకులు ఇంత అలజడి సృష్టించి రావడం సబబేనా అంటూ టీడీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు.

గూగూడు కుళ్లాయిస్వామి అగ్నిగుండం ఏర్పాటు



ఆలయం ఎదుట అగ్నిగుండం తవ్వుతున్న గ్రామస్థులు

నార్పల, జూలై 9: ప్రసిద్ధి గాంచిన గూగూడు కుళ్లాయిస్వామి ఆలయం ఎదుట మంగళవారం అగ్నిగుండం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన కొన్ని వర్గాల వారు ఆనవాయితీగా అగ్నిగుండాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం కుళ్లాయిస్వామి పీర్లను మకాన్‌లో కొలువుదీర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పారిశుధ్య పనులు, క్యూలైన్ ఏర్పాటు, మరుగుదొడ్లు, తదితర వాటిని ఏర్పాటు చేశారు. భక్తులు కుళ్లాయిస్వామికి సమర్పించిన కానుకలను, హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శాశ్వత హుండీల ద్వారా రూ. 11,84,310లు ఆదాయం రాగా, అన్నదానం హుండీ లెక్కించగా రూ. 2,49,771లు, 30.5కేజీల వెండి వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి శోభా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జాఫర్‌వలి, తలారి రాజన్న, తలారి కుళ్లాయప్ప, నాగలింగప్ప, దేవదాయశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

టమోటా కిలో రూ.36

అనంతపురంరూరల్, జూలై 9: కక్కలపల్లి మార్కెట్‌లో కిలో టమోటా గరిష్ఠంగా రూ.36 పలికినట్లు రాప్తాడు మార్కెట్ యార్డుకార్యదర్శి రాంప్రసాద్ తెలిపారు. మంగళవారం మార్కెట్‌కు 75టన్నుల టమోటా దిగుబడులు వచ్చాయన్నారు. కిలో సరాసరి ధర రూ.30, కనిష్ఠ ధర రూ.26తో పలికినట్లు ఆయన తెలిపారు.

ప్రభుత్వ స్థలాల కబ్జాపై ఎమ్మెల్యే సీరియస్


సెంట్రల్ పార్క్ మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

- ఎన్టీఆర్ మార్గ్, సెంట్రల్ పార్క్ స్థలాల పరిశీలన
- కబ్జాదారులకు నోటీసులివ్వాలని అధికారులకు ఆదేశం

అనంతపురం అర్బన్, జూలై 9: నగరంలోని ప్రభుత్వ స్థలాలు, సెంట్రల్ పార్క్ స్థలం కబ్జాలపై ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్ర సాద్ సీరియస్ అయ్యారు. ఆయన మంగళవారం నగరంలోని ఎన్టీఆర్ మార్గ్ రోడ్డు, సెంట్రల్ పార్క్ స్థలాలను టీడీపీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్టీఆర్ మార్గ్‌లో 15 ఏళ్లుగా సమస్య ఉన్న స్థల యజమానులతో మాట్లాడారు. సెంట్రల్ పార్క్ స్థలం మ్యాప్‌ను పరిశీలించి, పార్క్ స్థలం ఆక్రమణలపై ఆరా తీశారు. అనంత రం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గతంలో ఏడెకరాల్లో సెంట్రల్ పార్క్ స్థలం ఉండేదని, ఇందులో మూడెకరాల దాకా కబ్జాకు గురైందన్నారు. ఇందులో వైసీపీ నాయకుల ప్రమేయం ఉందని తెలుస్తోందన్నారు. ఈ స్థలాన్ని ఎవరు కబ్జా చేసినా ఉపేక్షించేదని, వారికి వెంటనే నోటీసులు జారీ చే యాలని నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ అధికారులను ఆయన ఆదే శించారు. చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎన్టీఆర్ మార్గ్ స్థల వివాదాని కి త్వరలోనే ముగింపు పలుకుతామన్నారు. కేవలం 30 సెంట్ల స్థల వివా దం ఉందని, స్థల యజమానులకు తగిన పరిహారం ఇప్పించి, సమస్యను పరిష్కరిస్తామన్నారు. అలాగే పాతూరు మీదుగా నెలకొన్న ట్రాఫిక్ సమ స్యను పరిష్కరిస్తామన్నారు. నగరంలో ఎవరైనా ప్రభుత్వ లేదా నగర పాలక సంస్థ స్థలాలను ఆక్రమించి ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటిపై విచారించి చర్యలు తీసుకుంటామన్నారు. ఆక్రమణల వెనుక ఎం తటి వారున్నా ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో అనంత పురం అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ జేఎల్ మురళీధర్, నాయకులు బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, కుంచెపు వెంకటేష్, గుర్రం నాగభూషణం, సరిపూటి రమణ, రంగాచారి, పోతుల లక్ష్మీనరసింహులు, ముక్తియార్, కృష్ణకుమార్, ఫిరోజ్ అహ్మద్ పాల్గొన్నారు.

పెద్దమ్మదేవతకు బోనాలు


అలంకరణలో పెద్దమ్మదేవత

చెన్నేకొత్తపల్లి, జూలై 9: మండలంలోని మేడాపు రం గ్రామంలో వెలసిన గ్రా మదేవత పెద్దమ్మ బోనాల ఉత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలను తల పై ఎత్తుకుని ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా పెద్దమ్మ వి గ్రహాన్ని ప్రత్యేకంగా అలంక రించి పూజలు చేశారు. గ్రా మపెద్దల ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఆషాఢ మాసంలో ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ యేడు వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని వేడుకున్నట్లు తెలిపారు.


బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

మంత్రి లోకేశ్‌ను కలిసిన రామలింగారెడ్డి


మంత్రి లోకేశ్‌ను కలిసిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి

బుక్కరాయసముంద్ర, జూలై 9: టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామలింగారెడ్డి మంగళవా రం రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలి శారు. మంత్రిని మంగళగిరి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించినట్లు రామలింగారెడ్డి తెలిపారు. అనంతరం శింగనమల నియో జకవర్గంలోని పార్టీ అంశాలు, నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు కేటాయింపు తదితర అంశాలపై నారా లోకేశ్‌తో చర్చించినట్లు తెలిపారు.

గర్భిణులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

వైద్యాధికారి

రాప్తాడు, జూలై 9: గర్భిణులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని వైద్యాధికారి శివకృష్ణ సూచిం చారు. రాప్తాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ ద్వారా 80 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు వ్యాపారవేత్త ఉదయ శంకర్‌రెడ్డి భోజన వసతి ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైద్యులు శ్రావణి, సీహెచ్‌ఓ శివప్రసాద్, సూపర్‌వైజర్లు నరసింహ, అరుణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొలతలు వేయించి... హద్దులు చూపండి

ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి

అనంతపురురూరల్, జూలై 9: మండలంలోని కురుగుంట సర్వే నంబరు 41-1,41-3,41-3బీలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు ఇచ్చిన పట్టాల కు వెంటనే కొలతలు వేయించి హద్దులు చూపించాలని ఏపీ ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ బీసీఆర్ దాస్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో ఏఓకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ... కురుగుంటలోని ఆయా సర్వే నెం బర్లలో 200మందికి పైగా పట్టాలు ఇచ్చారన్నారు. వెంటనే సర్వే చేసి హ ద్దులు ఏర్పాటు చేసి, ఇల్లు మంజూరు చేయాలని కోరారు. కార్యక్ర మంలో ఎంఎస్ఎఫ్ శివ, సుదర్శన్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

తాడిపత్రి, జూలై 9: జాతీయ, రాష్ట్రస్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వారికి న్యాయం చేయాలని రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీత కాశీభట్ల సత్యనారాయణమూర్తి మంగళవారం ఒకప్రకటనలో డిమాండ్ చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వారికి ఏడాదిపాటు అదనంగా సర్వీసును పొడిగిస్తూ డిసెంబరు 31, 2018న అప్పటి టీడీపీ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. తదనం తరం ఎన్నికల్లో గెలుపొందిన వైసీపీ ప్రభుత్వం ఈ జీఓను అమలుచే యకపోగా నిర్బంధ పదవీవిరమణ చేయించిందన్నారు. ప్రస్తుతం కూటమి అధికారంలోకి రావడంతో ఇప్పుడైనా అవార్డు పొందిన ఉపాధ్యా యులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పామిడి, జూలై 9: మండలంలోని వంకరాజుకాలువ గ్రామానికి చెందిన బాషా మంగళవారం బట్టలకు వాడే రసాయనిక మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. తల్లిదండ్రులు వరిమడిలో తన వాటా తనకు ఇవ్వలేదన్న అక్కసుతో ఆయన మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికు పాల్పడి నట్లు తెలిపారు. గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన పామిడి ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

పుట్లూరు, జూలై 9: మండలంలోని ఓబులాపురం గ్రామానికి చెందిన బాయినేని ఆంజనేయులు (78) అనంతపురంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడని పోలీసులు తెలిపారు. అనా రోగ్యం కారణంగా ఆంజనేయులు ఈనెల 7వ తేదీన ఇంటిలో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్ప డ్డాడు. కొద్దిసేపటికి గమనించిన కుటుంబ సభ్యులు ఆయన్ను అనంత పురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య గతంలోనే మృతిచెందగా.. ఇద్దరు కుమా రులు ఉన్నారు. కుమారుడు నాగభూషణం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు.

అప్పుల బాధతో ఆర్ఎంపీ ఆత్మహత్య


మాబూ (ఫైల్)

ఆత్మకూరు, జూలై 9: మండల కేంద్రానికి చెందిన ఆర్ఎంపీ దూదేకుల మాబూ(30) అప్పుల బాధ తాళలేక మంగళవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దూదేకుల మాబు కూడేరు మండలం పీ నారాయణపురం గ్రామంలో ఆర్ఎంపీగా పనిచేస్తుండేవాడు. కొంతకాలంగా అప్పుల బాధతో మద్యానికి బానిసయ్యాడు. పని చేయడం మానుకున్నాడు. అప్పుల గురించి తరచూ కుటుంబ సభ్యులతో బాధ పడేవాడు. అతడు మంగళవారం కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మకూరులోని ఇంట్లో ఉన్నాడు. పక్కగదిలోకెళ్లి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మాబూ ఏడాదిన్నర క్రితం బళ్లా రిలోని దూరపు బంధువు అయిన యువతిని వివాహం చేసుకున్నాడు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో అతడి తల్లి తండ్రులు, అతడి భార్య కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శవానికి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు ఉచితం

విద్యుత్ శాఖ ట్రాన్స్‌ఫార్మర్ల డీఈఈ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

అనంతపురంరూరల్, జూలై 9: జిల్లాలోని విద్యు త్ ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మ తు కేంద్రాల్లో ట్రాన్స్‌ఫార్మర్ల మర్మతులను ఉచితంగా చేస్తామని, ఇం దుకు రైతులు, వినియోగదారులు ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన పనిలే దని విద్యుత్ శాఖ ట్రాన్స్‌ఫార్మర్ డీఈఈ మేషురాజు తెలిపారు. 'ట్రాన్స్ ఫార్మర్ల కష్టాలు' అన్న శీర్షికన ఆంధ్రజ్యోతిలో మంగళవారం కథనం ప్రచురించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధిత అధికారులు స్పందించారు. కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లకు బదులుగా రిపేరీ చేసిన ట్రాన్స్‌ఫార్మర్లను ఉచితంగా ఇస్తామని డీఈఈ తెలిపారు. ఎవరైనా లోడింగ్... అన్‌లోడింగ్‌కు గానీ, ఇతరత్ర వాటికి గానీ డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయిన వెంటనే స్థానిక విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలన్నారు. వారు స్పందించని ప క్షంలో రైతులు, వినియోగదారులు ట్రోల్‌ఫ్రీ నంబరు 1912కు ఫిర్యాదు చేయవచ్చున్నారు. అలాగే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నంబరు 9440813220, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ట్రాన్స్‌ఫార్మర్స్) నంబరు 9440813195కు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఇలా చేస్తే రైతులకు సకాలంలో విద్యుత్‌పరమైన సేవలు అందుతాయని తెలిపారు.

మమ్మలను ఇంజనీరింగ్ శాఖలోకి తీసుకోవాలి

ఎమ్మెల్యేకు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వినతి


ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు

శింగనమల, జూలై 9: ఎటువంటి గుర్తింపులేకపోవడంతో పాటు తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్న తమను అన్ని ఇంజనీరింగ్ శాఖల్లోకి విలీ నం చేయాలని నియోజకవర్గంలోని సచివాయం ఇంజనీరింగ్ అసిస్టెం ట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందజేశారు. ఈ మేర కు మంగళవారం ఎమ్మెల్యేను అనంతరపులోని ఆమె క్యాంపు కార్యాల యంలో కలిసి విన్నవించినట్లు వారు తెలిపారు. సచివాయ వ్యవస్థలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను అన్ని ఇంజనీరింగ్ డిపార్మెంట్లలో వాడుకోవ డంతో తమకు సరైన గుర్తింపు రాకపోవడంతో పాటు తీవ్ర పనిఒత్తిడికి గురివుతున్నామన్నారు. రాష్ట్రంలో తమను కేవలం పంచాయతీరాజ్ శాఖ కే కేటాయించడంతో ఎలాంటి ఉద్యోగోన్నతులు ఉండవని తమను అన్ని ఇంజనీరింగ్ శాఖల్లో విలీనం చేయాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.

పగలే చోరీ

- పది తులాల బంగారు అపహరణ


దుండగులు ధ్వంసం చేసిన బీరువా

చిలమత్తూరు, జూలై 9: పట్టపగలే దొంగ లు చోరీకి పాల్పడి పది తులాల బంగారు నగ లు అపహరించుకెళ్లారు. మండలంలోని మరు వకొత్తపల్లి బీసీ కాలనీలో నివాసమున్న మధు గిరేపల్లి శంకర్‌రెడ్డి ఇంట్లో భారీ చోరీ జరిగింది. మంగళవారం మిట్ట మధ్యాహ్నం దుండగులు చొరబడి ఇంట్లో ఉన్న పదితు లాల బంగారాన్ని అపహరించుకెళ్లారు. అతని భార్య ఈశ్వరమ్మ, మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంటిబయట స్నానపుగదిలో స్నానానికి వెళ్లింది. ఆ సమయంలో ఆమె భర్త శంకర్‌రెడ్డి పొలం వద్దకు వెళ్లారు. దీనిని గుర్తించిన దుండగులు కాపుకాచి ఆమె బాత్రూమ్‌లోకి వెళ్లగానే బయటి నుంచి బాత్రూమ్ తలుపులకు గడియపెట్టారు. వెంటనే ఇంట్లో చొర బడి నేరుగా బీరువా ఉన్న గదిలోకి వెళ్లారు. బీరువా తలుపులను ఇనుప గునపంతో ధ్వంసం చేసి అందులో ఉన్న ఆరుతులాల బంగారు గొలు సు, మరో రెండున్నర తులాల గొలుసు, మూడు జతల బంగారు చెవి కమ్మలు, ఉంగరం ఎత్తుకెళ్లారు. స్నానానికి వెళ్లిన ఈశ్వరమ్మ తలు పుతీయడానికి ప్రయత్నించి రాకపోవడంతో బలంగా లాగింది. దీంతో తలుపు తెరుచు కోగా బయటకు వచ్చింది. ఇంటిలోకి వెళ్లి చూడగా బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి. లాకర్ పగలకొట్టి బంగారు నగలు ఎత్తుకెళ్లిన విషయాన్ని గుర్తించి ఆమె గట్టిగా అరుస్తూ బయటకు వచ్చింది. చుట్టుపక్కల వారికి విషయం తెలిపింది. బంగారంతోపాటు ట్రాక్టర్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు, ఆస్తి పత్రాలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. జరిగినసంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పెంపుడు కుక్కపై విషప్రయోగం


నీరసంగా పడి ఉన్న కుక్క

దుండగులు చోరీకి పాల్పడే ముందు బాధితులు పెంచుకుంటున్న పెంపుడు కుక్కపై విషప్రయోగం చేశా రు. దీంతో పెంపుడు కుక్క కళ్లు తెరవలేక నీర సంగా కిందపడిపోయింది. దీనిని ఆస రాగా చేసుకున్న దుండగులు ఇంట్లోకి సుల భంగా వెళ్లి తమ పని కానిచ్చే శారు. పెంపుడు కుక్క మంచి స్థితిలో ఉంటే దుండగులను రానిచ్చేది కాదని బాధితులు కన్నీరు మున్నీర య్యారు.

50 సెంట్ల స్థలానికి పరిహారం ఇప్పించండి

ఎమ్మెల్యేకు బాధిత మహిళ వినతి

అనంతపురం అర్బన్, జూలై 9: నగరంలోని వేణుగోపాల్ నగర్ సర్వే నెంబర్ 179-1లో తమకు చెందిన 1.36 ఎకరాల్లో 50 సెంట్ల స్థలా న్ని రోడ్డు కోసం మున్సిపాటికి ఇచ్చామని, దానికి సంబంధించిన నష్టపరి హారం ఇప్పించాలని నగరానికి చెందిన రాయపాటి శ్రీదేవి అనే మహిళ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌ను కోరారు. ఎన్టీఆర్ మార్గ్ రోడ్డును పరిశీ లించేందుకు మంగళవారం వచ్చిన ఎమ్మెల్యేకు ఆమె వినతిపత్రం అంద జేశారు. 1985 సంవత్సరంలో సర్వే నెంబర్ 179-1లో 50 సెంట్ల స్థలాన్ని తన మామ రాయపాటి నాగలింగప్ప రోడ్డు నిర్మాణం కోసం మున్సిపాలి టీకి ఇచ్చారన్నారు. ఆ తర్వాత వైసీపీ నాయకుల బంధువు ఆ స్థలం తన దంటూ నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తమకు నష్టపరిహారం రాకుండా అడ్డుకున్నారన్నారు. దీనిపై ఆర్‌డీఓ కోర్టు, హైకోర్టులకు తాము వెళ్లామని, ఇందులో ఆ స్థలం రాయపాటి కుటుంబీకులదేనని తేలిందన్నా రు. అయి నప్పటికీ రాజకీయ బలంతో ఆ వ్యక్తి 50 సెంట్ల స్థలంలో వైసీపీకి చెం దిన హోర్డింగ్ పెట్టారన్నారు. దీనిపై విచారించి, తమ స్థలానికి రావాల్సిన పరిహారం ఇప్పించి న్యాయం చేయాలని ఆమె ఎమ్మెల్యేను కోరారు.

ఉచిత కోచింగ్‌కు ఓసీలు అర్హులు కాదా..?

ఓసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి

అనంతపురం ప్రెస్‌క్లబ్, జూలై 9 : రాష్ట్ర ప్రభుత్వం అందించే ఉచి త డీఎస్సీ కోచింగ్‌కు ఓసీలు అర్హులు కారా..? అని ఓసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బుర్రా జయవర్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజ్యాంగం ఓసీలకు కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని ఆయన మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో బీసీ సంక్షేమశాఖ రాష్ట్ర అధికారులపై మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా ఓసీలకు కల్పించిన 10 శాతం ఈడ బ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలుచేయకుండా బీసీ సంక్షేమశాఖా ధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు డబ్బు లు వెచ్చించలేక ఓసీల్లో పేదలు కోచింగ్‌కు దూరమవుతున్నారన్నారు. వెంటనే ఈడబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ ఉన్న ప్రతి ఒక్కరికి డీఎస్సీ కోచింగ్‌లో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీ స్టడీ సర్కిల్‌ను ముట్టడిస్తా మని హెచ్చరించారు. ఈ విషయంపై త్వరలో మంత్రి నారా లోకేశ్‌ను కలిసి విన్నవిస్తామన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం


ర్యాలీని ప్రారంభిస్తున్న నాయకులు

అనంతపురం సెంట్రల్, జూలై 9: బీజేపీ అనుబంధ సంస్థ అయిన అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) ఆవిర్భావ దినోత్సవాల ను మంగళవారం నగరంలో ఘనంగా నిర్వహించారు. నగరంలోని ఎస్ఎస్‌బీఎన్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీని ఆర్ఎస్ఎస్ నాయకులు హిమకర్, లక్ష్మణ్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యారంగ సమస్యలపై నిరంతర పోరాటమే ఏబీవీపీ లక్ష్యమని ఆ సంస్థ నాయకుడు అఖిల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రామాంజినేయులు, దివాకర్, యుగంధర్‌రెడ్డి, విజయ్, నితిన్, మణిదీప్, భూతరాజు, హరి తదితరులు పాల్గొన్నారు.

పురం ఫార్మసీ విద్యార్థికి జాతీయస్థాయి అవార్డు


అవార్డు అందుకుంటున్న ఫాతిమా

హిందూపురం అర్బన్, జూలై 9: హిందూ పురం పాలిటెక్నిక్ కళా శాలకు చెందిన ఎస్ ఫాతిమా జోహ్రా డిప్లొ మా ఇన్ ఫార్మసీ వి భాగంలో దేశస్థాయిలో ద్వితీయ అవార్డు సా ధించింది. ఈ నెల 5 నుంచి 7 వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన కేకే ఆచార్య అవార్డుల ప్రదానోత్సవానికి ఫాతిమాను ఆహ్వానించినట్లు పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ హరీష్‌బాబు తెలిపారు. ఇండియన్ హాస్పెటల్ ఫార్మసిస్ట్ అసోసియేష న్, న్యూఢిల్లీ వారు ఏటా ఈ అవార్డులను అందజేస్తారు. దేశస్థాయిలో డిప్లొమో ఇన్ ఫార్మసిస్ట్ విభాగంలో పాతిమా అత్యుత్తమ ప్రతిభ కనబ రిచి 96.14 శాతంతో ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. 2023 సంవ త్సరానికి గాను కేకే అవార్డుతో పాటు రూ.5 వేలు నగదు బహుమతి, జ్ఞాపికను అందించారన్నారు. హైదరాబాద్‌లో తెలంగాన ఉపముఖ్య మంత్రి బట్టి విక్రమార్క చేతుల మీదుగా పాతిమా ఈ అవార్డును అం దుకుంది. ప్రస్తుతం ఈ విద్యార్థిని అనంతపురంలో బి. ఫార్మసీ చేస్తోం ది. విద్యార్థినిని ప్రిన్సిపాల్, కళాశాల యాజమాన్యం అభినందించారు.

పాముకాటుతో విద్యార్థి మృతి

నంబులపూలకుంట, జూలై 9: మండలంలోని ధనియాన్ చెరువుకు చెందిన వెంకటేష్ (14) మంగళవారం పాము కాటుతో మరణించారు. పాతూరు జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో నివాసమున్న మనోహర్, నాగరత్నల మూడో సంతానం ఇతను. స్వగ్రామంలోని పాఠశాలలో తొమ్మి దో తరగతి చదు వుతున్నాడు. మంగళవారం సాయంత్రం స్కూల్ ముగిం చుకుని ఇంటికొచ్చాడు. సాయంత్రం ఇంటి నుంచి బయటకు వచ్చిన వెంకటేష్‌ను పాము కాటు వేసింది. అతడిని ఓ ప్రైవేటు వాహనంలో కది రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాత్రి మరణించాడు.

ఈ లేఅవుట్‌కు అనుమతుల్లేవ్!

అనధికార లేఅవుట్‌కు ఫ్లెక్సీ ఏర్పాటు



అనధికార లేఅవుట్‌కు పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

అనంతపురంరూరల్, జూలై 9: మండలంలోని కక్కలపల్లి పంచా యతీ కక్కలపల్లి గ్రామ సర్వే నంబరు 14-2లోని అనధికార లేఅవుట్‌కు అనుమతులు లేవంటూ పంచాయతీ అధికారులు మరో సారి ఫ్లెక్సీ ఏ ర్పాటు చేశారు. పంచాయితీ సిబ్బంది మంగళవారం ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ప్రజల్లో చర్చకు దారితీసింది. గతంలో అప్పటి స్థానిక ప్రజాప్రతినిధికి రూ. కోట్లు లబ్ధి చేకూర్చేలా స్థానిక పంచాయతీ కార్యదర్శి ఫ్లెక్సీ ఏర్పాటు చేసి, వసూళ్లకు ప్రయత్నిస్తున్నాడన్న విషయం బయట కు పొక్కడంతో అప్పట్లో డీఎల్‌పీఓ విచారణ చేపట్టారు. ఈక్రమంలోనే ఆ పంచాయతీ కార్యదర్శి ఇటీవల సెలవులో వెళ్లిపోయారు. లేఅవుట్‌దారులు పంచాయతీ, అహుడా నిబంధనల ప్రకారం... ఈ లేఅవుట్‌లో 60సెంట్లకుపైగా ఓపెన్ సైట్ వదలాల్సిఉంది. అలాగే వ్యవసాయేతర భూమిగా మార్చా ల్సి ఉంది. ఇవేవీ చేయకుండా లేఅవుట్ వేశారు. ఈ క్రమంలోనే లేఅవుట్‌కు అనుమతులు లేవం టూ పంచాయతీ సిబ్బంది మరోసారి ఫెక్సీ వేశారు. అయితే గతంలో మాదిరి కాకుండా... నిబంధనలు అమలయ్యేలా సంబంధిత ఉన్నతాధికారుల ఉత్తర్వుల మేరకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది.

ఉచిత ఇసుక విధానంపై హర్షం


చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జూలై 9 : ఉచిత ఇసుక విధానంపై తెలుగు యు వత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడుపూటి నారాయణస్వామి హర్షం వ్యక్తం చేశారు. దానిని అమలు చేసిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్థానిక శారదా,గర్‌లో నిర్మాణంలో ఉన్న ఓ అపార్టు మెం ట్‌లో మంగళవారం భవన నిర్మాణ కార్మికులతో కలిసి చంద్రబాబు చిత్రపటా నికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల హామీ మేరకు సీఎం చంద్రబాబు ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయడం హర్షణీయమన్నారు. దీనిపై భవన నిర్మాణ కార్మికులు, ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన నష్టాలను వివరిస్తూ పాలనలో పారదర్శకత కోసం ఏడు శ్వేతపత్రాలను చంద్ర బాబు విడుదల చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణగోపాల్, నవీన్, కృష్ణ, పవన్ చౌదరి, మురళీ, శ్రీకృష్ణ, ఉపేంద్ర, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పించాలి


జేడీ పద్మారావుకు వినతిపత్రం ఇస్తున్న సురేంద్రనాయుడు

అనంతపురం సెంట్రల్, జూలై 9: పాలిటెక్నిక్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ హాస్టల్ వసతి కల్పించాలని టీ ఎన్ఎస్ఎఫ్ నాయకుడు సురేంద్ర నాయుడు డిమాండ్‌చేశారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర సాం కేతిక విద్యాశాఖ కమిషనర్ కార్యా లయంలో జాయింట్ డైరెక్టర్ ప ద్మారావును కలిసి వినతి ప్రతం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో హాస్టల్ నిర్వహణ ప్రక్రియను గత వైసీపీ ప్రభుత్వం తొలగించిందన్నారు. దీంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారని వాపోయారు. అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు మాత్రమే హాస్టల్ సౌకర్యాన్ని కల్పిస్తున్నారని, విద్యార్థులందరూ హాస్టల్‌లో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

భారతీసేవా సమితి మహిళా ప్రతినిధులు


డీఆర్‌ఓకు వినతిపత్రం ఇస్తున్న భారతీసేవాసమితి మహిళలు

అనంతపురం క్లాక్‌టవర్, జూలై 9: దేశంలో మహి ళలకు రక్షణ కల్పించాలని భారతీసేవా సమితి మహిళా ప్రతినిధులు డిమాండ్ చేశారు. వారు మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని డీఆర్‌ఓ రామకృష్ణారెడ్డి ద్వారా కేంద్రహోంమంత్రికి వినతిపత్రం పంపారు. ఈ సందర్భంగా భారతీ సేవా సమితి జిల్లా కార్యనిర్వాహక కార్య దర్శి నాగరత్న మాట్లాడుతూ... పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాళీ, కుచ్‌బీహార్, నార్త్‌దినాజ్‌పూర్ ప్రాంతాలలో జరిగిన సంఘటనలు మహిళాలోకాన్ని ఆవేదన కు గురిచే శాయన్నారు. మహిళల పట్ల అనాగరికంగా ప్రవర్తించడాన్ని తీవ్రం గా ఖండిస్తున్నామన్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఘటనకు కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీసేవా సమితి మహిళా ప్రతినిధులు నిఖిల, లిఖిత, వాణి, శకుంతల, అనంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

తొలగించినా.. విధులకు హాజరు

- విధుల నుంచి తొలగిన ముగ్గురు విద్యుత్ ఉద్యోగులతో తిరిగి పనులు చేయిస్తున్న ఏఈ
- ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ శ్రేణులు

విడపనకల్లు, జూలై 9: మండలంలోని రెండు విద్యుత్ సబ్ స్టేషన్ల పరి ధిలో ఉన్నతా ధికారులు తొలగించిన ముగ్గురు విద్యుత్ ఉద్యోగులను ఏఈ సత్యం తిరిగి విధుల్లోకి తీసుకున్నారంటూ టీడీపీ మండల నాయకులు ఆగ్ర హం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని ఏఈ కార్యాలయం వద్దకు మంగళ వారం మండలకన్వీనర్ బీడీ మారయ్య, నాయకులు కుమార్‌స్వామి, వెంకటేశ్, హరి వెళ్లి ఈ విషయంపై ఏఈని నిలదీశారు. అనంతరం మాట్లాడుతూ మం డలంలోని పాల్తూరు సబ్‌స్టేషన్ పరిధిలో డబ్బులిచ్చుకో.. ట్రాన్స్ ఫార్మర్ తీసుకో అనే శీర్షికన కథనం అంధ్రజ్యోతిలో 2021 ఆగస్టు 6వ తేదీన ప్రచురితమైయిం దని, దీనిపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి జనవరి 2024న పోల్ టూ పోల్ మ్యాన్‌లు అయిన వెంకటేశ్, శంకర్‌ను విధుల నుంచి తొలగిం చారని, అలాగే గడేకల్లుకు చెందిన పోల్ టూ పోల్ మ్యాన్ మహబూబ్ బాషా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎన్నికల కోడ్ ఉల్లంగించటంతో జిల్లా అధికారులు అతడినీ విధుల నుంచి తొలగించారని తెలిపారు. అయితే ప్రభుత్వమే విద్యుత్ ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తే.. ఏఈ వారి ముగ్గురి చేత పనులు చేయి స్తూ అక్రమ వసూళ్లకు వాడుకుంటూ విద్యుత్ వినియోగ దారుల నుంచి వేల రూపాయిలు దండుకుంటున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ తొలగించిన వారితో పనులు చేయించుకోవడంపై నాయకులు మండిపడ్డారు. తాము హెచ్చరించిన ప్రతిసారి ఏఈ ఇక నుంచి వారిని విధు ల్లోకి రానివ్వనని చెబుతారని, అయితే ఆ తర్వాత వారితో పనులు చేయిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగిన ఉద్యోగులు మాత్రం ప్రతి రోజూ దర్జాగా విధులు చేసి వేతనం లేకున్నా అక్రమ వసూళ్లు చేసుకుంటున్నారని తెలిపారు. వారిని విధులకు రాకుండా దూరంగా ఉంచాలని కోరారు. ఈ విషయమై ఏఈ సత్యం మట్లాడుతూ రేపటి నుంచే వారిని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోకి రాకుండా చూస్తానని విధులకు దూరంగా ఉంచుతానని తెలిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై నేడు ధర్నా

విజయవంతం చేయండి: సీఐటీయూ


ధర్నా కరపత్రాలు విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

అనంతపురంరూరల్, జూలై 9: బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టే ధర్నా ను విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు మండలంలోని సోములదొడ్డి ఐఎంఎల్ డిపో ఎదుట మంగళవారం సంబంధిత కరపత్రాలు విడుదల చేశారు. గత ప్రవర్తన వల్ల ఇతరుల మద్దతుతో కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ తన తీరు మార్చుకోలేదన్నారు. అందులో భాగంగా కార్మికుల పీఎఫ్‌కు తమ వాటాను సకాలంలో చెల్లించని యజమాను లకు వేసే జరిమానాలపై రాయితీ ఇస్తూ, వారికి అనుకూలంగా మారిందన్నా రు. అలాగే అత్యంత ప్రమాదకరమైన లేబర్ కోడ్‌ల దస్త్రాన్ని కేంద్రం కదిలిం చిన ట్లు తెలిసిందన్నారు. ఇలాంటి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల ను నిరసిస్తూ బుధవారం కలెక్టరేట్ ఎదుట డిమాండ్స్ డే సందర్భంగా ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి మోహన్‌రెడ్డి, హమాలి యూని యన్ నాయయకులు నాగార్జున, మోహన్‌బాబు, రమణ, రాజు, ప్రసాద్, దేవేందర్‌రెడ్డి, వేణు, అజయ్‌కుమార్ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రకటనపై హర్షం

యల్లనూరు, జూలై 9: గృహ అవసరాలకు, వ్యవసాయానికి ఓల్టేజీ సమస్య లేకుండా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు శ్వేతపత్రం విడుదల చేయడంతో మండల రైతులు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటిదాకా తరచూ అంతరాయాలు, లో ఓల్టేజీ సమస్యతో ఇబ్బందులు పడేవారమని, నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని సీఎం చెప్పడం పట్ల ఆనందంగా ఉందని, రైతులపట్ల ఆయనకు ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని తెలుగురైతు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

పెద్దవడుగూరు, జూలై 9: పెండింగ్‌లో ఉన్న ఉపాధిహామీ బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని కిష్టిపాడు గ్రామంలో మంగళవారం ఉపాధి కూలీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధికూలీలకు బిల్లులు చెల్లించడంతోపాటు బీమా సౌకర్యం కల్పించాలన్నారు. 200రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. కూలీలకు పనిముట్లు, వేసవి అలవెన్స్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి

తాడిపత్రి, జూలై 9: జాతీయ, రాష్ట్రస్థాయిలలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వారికి న్యాయం చేయాలని రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కాశీభట్ల సత్యనారాయణమూర్తి మంగళవారం ఒకప్రకటనలో డిమాండ్ చేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వారికి ఏడాదిపాటు అదనంగా సర్వీసును పొడిగిస్తూ 2018 డిసెంబరు 31న అప్పటి టీడీపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. తదనంతరం ఎన్నికల్లో గెలుపొందిన వైసీపీ ప్రభుత్వం ఈ జీఓను అమలుచేయకపోగా నిర్బంధ పదవీవిరమణ చేయించిందన్నారు. ప్రస్తుతం కూటమి అధికారంలోకి రావడంతో ఇప్పుడైనా అవార్డు పొందిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

కంపచెట్ల తొలగింపు

గుంతకల్లుటౌన్, జూలై 9: పట్టణంలోని వినాయక ఘాట్ సమీపంలో ఎస్‌కేపీ డిగ్రీ కళాశాలకు వెళ్లేదారిలో కంపచెట్లను బీజేపీ నాయకుడు కొలిమి శేఖన్న మంగళవారం జేసీబీతో తొలగింపజేశారు. రోడ్డుకు ఇరువైపులా ఏపుగా కంప చెట్లు పెరగడం వల్ల కళాశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. పరిస్థితిని గమనించిన బీజేపీ నాయకుడు స్పందించి సమస్య పరిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కొలిమి రామాంజనేయులు, రామాంజిరెడ్డి, టీడీపీ నాయకుడు ఎస్వీ గణేష్ ఉన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

పామిడి, జూలై 9: మండలంలోని వంకరాజుకాలువ గ్రామానికి చెందిన బాషా మంగళవారం బట్టలకు వాడే రసాయనిక మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. స్థానికుల తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. తల్లిదండ్రులు వరిమడిలో తన వాటా తనకు ఇవ్వలేదన్న అక్కసుతో ఆయన మనస్థాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. గమనించిన కుటుంబసభ్యులు హుటాహుటిన పామిడి ప్రభుత్వాసుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

పుట్లూరు, జూలై 9: మండలంలోని ఓబులాపురం గ్రామానికి చెందిన బాయినేని ఆంజనేయులు (78) అనంతపురంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడని పోలీసులు తెలిపారు. అనారోగ్యం కారణంగా ఆంజనేయులు ఈనెల 7వ తేదీ న ఇంటిలో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కొద్దిసేపటికి గమనించిన కుటుంబ సభ్యులు ఆయన్ను అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి భార్య గతంలోనే మృతిచెందగా.. ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుడు నాగభూషణం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలు

తాడిపత్రి, జూలై 9: ఏబీవీపీ 76వ ఆవిర్భావ వేడుకలను పట్టణంలోని కార్యాలయంలో మంగళవారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి భాగ్ కన్వీనర్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. 1948లో అనధికారికంగా ప్రారంభమైన ఏబీవీపీ 1949 జూలై9న అధికారికంగా కార్యకలాపాలను ప్రారంభించిందన్నారు. ఢిల్లీలో కేవలం 5మంది విద్యార్థులతో ప్రారంభమైన ఏబీవీపీ ప్రస్తుతం 55లక్షల మంది విద్యార్థులు సభ్యత్వంతో ఉందన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏనలేని పోరాటం చేసిందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజు, సాయికార్తీక్, దేవేంద్ర, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

తాడిపత్రి, జూలై 9: పట్టణంలోని శ్రీ సత్యసాయి ఫంక్షన్‌హాల్లో మంగళవారం తాడిపత్రి ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా ఏ, బీ ప్యానెల్ సభ్యులకు ఎన్నిక నిర్వహించారు. వీటిలో మొత్తం ఓట్లు 272 ఉండగా ఏ ప్యానల్‌కు 170, బీ ప్యానల్‌కు 102 ఓట్లు వచ్చాయి. ఏ ప్యానెల్ అభ్యర్థి రాజేష్‌కుమార్‌తోపాటు గోపాలకృష్ణ, మస్తాన్‌వలి, మల్లికార్జునరెడ్డి, హాజిలు విజయం సాధించారు. కార్యక్రమంలో సోమశేఖర్‌రెడ్డి, ఆకులనాగరాజు, జయసింహ, షాకీర్ పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ చెక్కుల పంపిణీ

గుంతకల్లుటౌన్, జూలై 9: పట్టణంలోని శ్రీ శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల విద్యార్థినులకు మంగళవారం రాజ్ ఫౌండేషన్ చైర్మన్ గోపాల్‌నాయుడు, వైస్‌చైర్మన్ రామకృష్ణనాయుడు మెరిట్ స్కాలర్ షిప్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ. 10వేల చెక్కులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఏటా మంచి మార్కులు సాధించిన గ్రామీణ ప్రాంతాల పేద విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్ అందజేస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, ఫౌండేషన్ కార్యదర్శి శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు.

రస్తా వివాదంపై లోకాయుక్త విచారణ

యాడికి, జూలై 9: మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామంలో రస్తా వివాదంపై లోకాయుక్త అధికారి, రిటైర్డ్ డీఎస్పీ కోలార్‌కృష్ణ విచారణ చేపట్టారు. గ్రామానికి చెందిన వెంకటనాగిరెడ్డి, ఆదినారాయణరెడ్డికి మధ్య కొన్నేళ్లుగా రస్తా వివాదం కొనసాగుతోంది. దీనిపై ఇరు వర్గీయులు లోకాయుక్తను ఆశ్రయించారు. దీంతో మంగళవారం లోకాయుక్త అధికారి కోలార్‌కృష్ణ తూట్రాళ్లపల్లి గ్రామానికి వచ్చారు. ఎంపీడీఓ సావిత్రి, ఈఓపీఆర్డీ వెంకటేష్ సమక్షంలో మండల సర్వేయర్ సుంకన్న ద్వారా సర్వే చేయించారు. వివరాలను నమోదు చేసుకున్నారు. దీనిపై నివేదికను ఉన్నతాధికారులకు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

సాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు

● ఎమ్మెల్యే కాలవ చొరవతో డిస్ట్రిబ్యూటరీ పనులు వేగవంతం


డిస్ట్రిబ్యూటరీ వద్ద జోరుగా జరుగుతున్న మరమ్మతు పనులు

బొమ్మనహాళ్, జూలై 9: సాగునీటికి ఇబ్బందులు లేకుండా చేసి రైతులను ఆదుకునేందుకు గాను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో హెచ్చెల్సీ కాలువను నిర్వీర్యం చేసి సాగునీరు ముందుకు కదలలేని స్థితిలో ఉన్న డిస్ట్రిబ్యూటరీలకు అత్యవసర మరమ్మతులు చేయిస్తున్నారు. మండలంలోని దేవగిరి క్రాస్ వద్ద ఉన్న ఎగువ కాలువ ఒకటవ డిస్ట్రిబ్యూటరీ అధ్వానంగా ఉండడం వల్ల సాగునీటికి ఇబ్బంది ఉండేది. దీంతో రూ. నాలుగు లక్షల వ్యయంతో దాని మరమ్మతు పనులు మొదలు పెట్టారు. తుంగభద్ర జలాశయం నుంచి నీరు ముందస్తుగా వస్తున్న నేపథ్యంలో పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పనులు వేగవంతం చేయాలని, ఎగువకాలువకు సాగునీరు వచ్చేలోపు పనులు పూర్తి చేయించాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. దీంతో హెచ్చెల్సీ జేఈఈ అల్తాఫ్ పనులు దగ్గర ఉండి పనులను వేగవంతంగా చేయిస్తున్నారు.

బలిజల సమస్యలను పరిష్కరిస్తాం


ఎంపీ, ఎమ్మెల్యేను సన్మానిస్తున్న బలిజ సంఘం నాయకులు

● ఎంపీ అంబికా, ఎమ్మెల్యే గుమ్మనూరు

గుంతకల్లు, జూలై 9: ఎన్నికల్లో టీడీపీ అప్రతిహత విజయాన్ని సాధించడంలో బలిజల పాత్ర ఎంతో ఉందని, బలిజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని బలిజ కల్యాణమండపంలో మంగళవారం గుంతకల్లు బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంపీ, ఎమ్మెల్యేకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఆ సంఘం సభ్యులు తొలుత ఎంపీ దంపతులను, ఎమ్మెల్యేను, ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంపీ , ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తమపై నమ్మకముంచి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. గుంతకల్లులో ట్రాఫిక్, రైలు వంతెన సమస్యల పరిష్కారం, మూతపడిన మిల్లు స్థానంలో ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలను కల్పించడానిక సాయశక్తులా ప్రయత్నిస్తామని తెలిపారు. పేద బలిజలకు సంక్షేమ పథకాలను వర్తింపజేయడానికి కృషిచేస్తామని పేర్కొన్నారు. తర్వాత వాసవీ కన్యకా పరమేశ్వరీదేవి ఆలయంలో ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు గోపా జగదీశ్ ఎంపీ, ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో బలిజ సంఘ కోశాధికారి సంజీవరాయుడు, ఉపాధ్యక్షుడు మునీశ్వరప్ప, ఈసీ సభ్యులు సత్య, రామాంజి, వక్కల ఉమ, టీడీపీ నాయకులు బండారు ఆనంద్, బీఎస్ కృష్ణారెడ్డి, తలారి మస్తానప్ప, ప్రతాప్ నాయుడు, ముష్టూరు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

బ్రహ్మసముద్రం, జూలై 9 : ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భా గంగా మంగళవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో వైద్యాధికారి రాజేష్ కు మార్ గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై రిస్క్ ఉన్న గర్భిణులకు అన్ని వైద్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా రక్తం తక్కువగా ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి ఐరన్, సుక్రోజ్ ఎక్కిస్తామన్నారు. ప్రతి గర్భిణి మంచి పౌష్టికాహా రం తీసుకోవాలన్నారు. ఐరన్, క్యాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా వాడాల ని, తరచుగా సమీప ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పీహెచ్ఎస్ మేరీ, హెల్త్ సూపర్‌వైజర్ రామలక్ష్మి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని పీహెచ్‌సీలో గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. పీఎంఎస్ఎంఏ లో భాగంగా పీహెచ్‌సీలో గర్భిణులకు అన్ని రకాల వైద్యపరీక్షలు చేసి మందులను అందించారు. బలహీనంగా ఉన్న గర్భిణులను గుర్తించి, సురక్షిత ప్రసవం కోసం జిల్లా ఆసుపత్రికి పంపారు.

హైస్కూల్ వద్దే విద్యార్థులకు భోజనం



హైస్కూల్ వద్దనే భోజనం పెడుతున్న దృశ్యం

బొమ్మనహాళ్, జూలై 9: మండలంలోని ఉంతకల్లు గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలోనే విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్న భోజనం అందించారు. ఈ ఉన్నత పాఠశాలలో కాకుండా కిలోమీటర్ దూరంలో ఉండే ప్రాథమిక పాఠశాలలో భోజనం పెడుతుడడం వల్ల విద్యార్థులు కిలోమీటర్ దూరం వెళ్లి రావాల్సి వస్తోంది. దీనిపై ఆంధ్రజ్యోతి దినపత్రికలో శనివారం బడికి దూరంగా భోజనం అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు వి ద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులకు హైస్కూల్ వద్దనే భోజనం పె ట్టించారు. ఎంఈఓ 2 మల్లికార్జున హైస్కూల్‌ను సందర్శించి వంట ఏజెన్సీ నిర్వాహకు లు, ఉపాధ్యాయుల పనితీరుపై ఆరా తీశారు. భోజనం కోసం కిలోమీటర్ దూరం ఎలా పంపిస్తున్నారని ఉపాధ్యాయులపై మండిపడ్డారు. హైస్కూల్ వద్దే భోజనం పెట్టాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు లలితమ్మకు ఈ విషయంపై మెమో ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

మహిళలను చులకనగా మాట్లాడడం తగదు


మాట్లాడుతున్న తెలుగు మహిళలు

గుంతకల్లు, జూలై 9: మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి మహిళలను చులకన చేసి మాట్లాడడం తగదని తెలుగు మహిళలు విమర్శించారు. పట్టణంలోని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం క్యాంపు కార్యాలయంలో మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి మహిళలు అత్యాసతో ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేశారంటూ వ్యాఖ్యలు చేశారని, ఆయన ఇలా మాట్లాడడం తగదని అన్నారు. ఆయనకు పడిన ఓట్లలో మహిళల ఓట్లు ఉండవా? అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు పొదుపు మహిళల అండతోనే సభలను నిర్వహించుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు వారినే చులకన చేసి మాట్లాడడం ఆయన కుసంస్కారానికి నిదర్శనమన్నారు. ఇకపై మాట్లాడేటప్పుడు మాట తూలరాదని హితవు పలికారు. లేదంటే రానున్న రోజుల్లో మహిళల ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో అంజలీదేవి, లక్ష్మీదేవి, అరుణ, జయమ్మ, ఎం మాధవి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

గుంతకల్లుటౌన్, జూలై 9: ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజ నం అందించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. పట్టణంలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని వారు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భోజనం సరిగా లేని కారణంగా 70శాతం మంది విద్యార్థులు ఇంటి వద్ద నుంచి క్యారియర్లు తెచ్చుకుంటున్నారు. సరోజినాయుడు బాలికల, సర్వపల్లి రాధాకృష్ణ, రాజేంద్రప్రసాద్ మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో అవకతవకలు జరుగుతున్నాయన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే ఎంఈఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, జాక్, సన్ని, జయరాం తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

బెళుగుప్ప, జూలై 9 : ఉపాధి హామీ పథకం విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపీడీఓ సుబ్బరాజు హెచ్చరించారు. మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఆయన ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. కూలీల హాజరుశాతాన్ని పెంచి, పనులు కల్పించడంలో అలసత్వం తగదన్నారు. పనులు జరుగుతున్న ప్రాంతాల్లో పరిశీలనకు కూడా వెళ్లడం లేదని టెక్నికల్ అసిస్టెంట్లపై మండిపడ్డారు. ఇప్పటి నుంచైనా మార్పు కనిపించాలన్నారు. లేకపోతే ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామన్నారు.

ఎన్‌సీసీ విద్యార్థులకు సైనిక్ శిక్షణ

కూడేరు, జూలై 9: మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రా మం వద్దనున్న ఎన్‌సీసీ నగర్‌లో పలువురు ఎన్‌సీసీ విద్యార్థులు సైనిక్ శిక్షణ పొందుతున్నారు. పదిరోజులుగా సాగుతున్న ఈ శిక్షణకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ జిల్లాల నుంచి ఎన్‌సీసీ విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి గన్ ఫైరింగ్ పాటు సైనికులకు అందిం చే శిక్షణను ఇస్తున్నారు. ఢిల్లీలో జరిగే తల్ సైనిక్ శిక్షణకు ఈ క్యాంపు నుంచి దాదాపు 50 మందిని మంగళవారం ఎంపిక చేశారు. క్యాంపు కమాండెంట్ బీఎస్ ప్రసాద్, మేజర్ శశికుమార్, లెఫ్టినెంట్ కమాండర్ శివన్న తదితరులు పాల్గొన్నారు.

పోలీసు పికెటింగ్ పరిశీలన

పుట్లూరు, జూలై 9: మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో కొనసాగుతున్న పోలీసు పికెటింగ్‌ను మంగళవారం సాయంత్రం ఎస్ఐ హేమాద్రి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇరువర్గాల కదలికలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

తాడిపత్రి, జూలై 9: పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో మంగళవారం తిరుపతికి చెందిన విజిలెన్స్ అధికారులు భాస్కర్, వెంకటకుమార్, బాలునాయక్ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో స్టాక్ రిజిస్టర్లను, విత్తనాల నాణ్యతను పరిశీలించారు. అనంతరం దుకాణదారులతో మాట్లాడుతూ నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొన్ని దుకాణాల్లో స్టాక్‌కు సంబంధించిన బిల్లులు సరిగా లేకపోవడంతో వాటిని వెంట తీసుకు వెళ్లారు. వారివెంట వ్యవసాయాధికారి మహితాకిరణ్, సిబ్బంది ఉన్నారు.

రేపు జ్ఞానయజ్ఞ మహోత్సవం

తాడిపత్రి, జూలై 9: పట్టణంలోని నంద్యాలరోడ్డులో ఉన్న ఎస్ఎల్ఎన్ వరహాలు గార్డెన్స్‌లో ఈనెల 11నుంచి 18వ తేదీ వరకు లోకకల్యాణార్థం భాగవత సప్తాహ జ్ఞానయజ్ఞ మహోత్సవాన్ని వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. 11న సాయంత్రం 3గంటలకు రెడ్డివారిపాలెంలోని రాధాకృష్ణుల ఆలయం నుంచి భాగవత గ్రంథరాజాలతో అహోబల రామానుజ జీయర్ స్వామివారితో శోభాయాత్ర, సామూహిక విష్ణుసహస్రనామ పారాయణం, విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, హోమం, 12న విశ్వక్సేనయిష్టి, 13న లక్ష్మీనారాయణయిష్టి, 14న హయగ్రీవయిష్టి, 15న ధన్వంతరియిష్టి, 16న భూవరాహయిష్టి, 17న సుదర్శనయిష్టి, 18న నారసింహయిష్టి కార్యక్రమాలు జరగనున్నాయి. త్రిదండి అహోబల రామానుజజీయర్ స్వామివారు ప్రతిరోజూ సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనాలు ప్రసంగిస్తారని నిర్వాహకులు మంగళవారం ప్రకటనలో తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కళ్యాణదుర్గం, జూలై 9 : మండలంలోని బోరంపల్లిలో టీడీపీ కార్యకర్త బోయ బొజ్జన్న (45) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. అనంతరం ఆయన ఆదేశాల మేరకు రూ. 10 వేల ఆర్థిక సాయాన్ని స్థానిక టీడీపీ నాయకులు బాధిత కుటుంబానికి అందించారు. టీడీపీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తొలుత మృతదేహం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మీ సేవ బాబు, గంగాధర్, నారాయణ, ఆటో యర్రిస్వామి, రామంజి, వీరాంజి, తలారి అంజి, మారెప్ప, గోపాల్ రెడ్డి, రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పరిశీలన

ఉరవకొండ,జూలై 9: వజ్రకరూరు మండలం కొనకొండ్ల సమీపంలో ఉన్న సత్యసాయి సమ్మర్ స్టోరేజీ ట్యాంకును, నీటి పంపింగ్‌ను టీడీపీ నాయకులు మంగళవారం పరిశీలించారు. రెండు నెలలకు సరిపడా నీళ్లు ఉన్నా, ఫిల్టర్ బెడ్లు అధ్వానంగా ఉండి నీరు సరిగ్గా ఫిల్టర్ కావడం లేదని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. దీంతో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు పరిధిలోని 18 గ్రామాల్లో నీటి ఎద్దడి ఉందని వారు మంత్రి పయ్యావుల కేశవ్ దృష్టికి తీసుకెళ్లారు. కొనకొండ్లలో నీటి సమస్య తలెత్తకుండా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో నీటి ఎద్దడి తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శర్మకు టీడీపీ నాయకులు సూచించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నూతేటి వెంకటేశులు, నాయకులు సుధాకర్, నాగేంద్ర, నారాయణస్వామి, వన్నూర్‌స్వామి, ఎర్రిస్వామి, దస్తగిరి, సర్పంచులు మనోహర్, సుధీప్, మనోజ్, గుర్రప్ప పాల్గొన్నారు.

ఈకేవైసీ పేరిట దోపిడీ

బొమ్మనహాళ్, జూలై 9: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. హామీ మేరకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అమలు చేస్తారన్న అంచనాలతో వినియోగదారుల్లో హడావుడి నెలకొంది. ఈకేవైసీ చేయించుకుంటేనే ఉచిత సిలిండర్లు వర్తిస్తుందనే ప్రచారంతో సామాన్యుల్లో ఆందోళన రేకెత్తిస్తోంది. ఇదే అదనుగా ఒక ఏజెన్సీ వారు ఈకేవైసీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. మండలంలోని ఉంతకల్లు గ్రామంలో మంగళవారం ఈకేవైసీ చేస్తూ ఒక్కొక్క లబ్ధిదారు నుంచి రూ. 30 వసూలు చేశారు. ఈ అక్రమ వసూళ్ల విషయం తెలుసుకున్న బీజేపీ నాయకుడు హీరోజీరావు వెళ్లి ఈ కేవైసీ చేయమని ఎవరు చెప్పారని ప్రశ్నించడంతో వారు అక్కడ నుంచి జారుకున్నారు. ఈకేవైసీ చేయించుకోవడానికి లబ్ధిదారులు పెద్దఎత్తున తరలివచ్చారు. మూడు సిలిండర్లు ఉచితంపై కూటమి ప్రభుత్వం ఇంకా ప్రకటన చేయలేదని బీజేపీ నాయకుడు పేర్కొన్నారు.

మొహర్రం వేడుకలకు అనుమతి తప్పనిసరి

బెళుగుప్ప, జూలై 9: మొహర్రం వేడుకలు నిర్వహించే గ్రామాల వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్ఐ శివ మంగళవారం తెలిపారు. వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా జరుపుకునేలా ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

డీ.హీరేహళ్: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల వారు మొహర్రం పండుగ నిర్వహణకు పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి ప్రకటనలో తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ


యాడికిలో మొక్కలు నాటుతున్న వెలుగు సిబ్బంది

యాడికి, జూలై 9: మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెలుగు ఏపీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు హరిత అనంతలో భాగంగా మొక్కలు నాటామన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర మహిళా మండలి సమాఖ్య సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: మండలకేంద్రంలోని వెలుగు కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఏపీఎం రాజు మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాలమేరకు కార్యక్రమం చేపట్టామన్నా రు. సమైక్యసంఘం సభ్యులు, సీసీలు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: పట్టణంలోని శ్రీ శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ గోపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. విశ్రాంత ప్రిన్సిపాల్ రామకృష్ణనాయుడు, ఎన్ఎస్ఎస్ అధికారులు శివయ్య, నాగార్జున, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తొలగించినా.. విధులకు హాజరు

● విధుల నుంచి తొలగిన ముగ్గురు విద్యుత్ ఉద్యోగులతో తిరిగి పనులు చేయిస్తున్న ఏఈ

● టీడీపీ శ్రేణుల ఆగ్రహం

విడపనకల్లు, జూలై 9: మండలంలోని రెండు విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్నతాధికారులు తొలగించిన ముగ్గురు విద్యుత్ ఉద్యోగులను ఏఈ సత్యం తిరిగి విధుల్లోకి తీసుకున్నారంటూ టీడీపీ మండల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని ఏఈ కార్యాలయం వద్దకు మంగళవారం మండలకన్వీనర్ బీడీ మారయ్య, నాయకులు కుమార్ స్వామి, వెంకటేష్, హరి వెళ్లి ఈ విషయంపై ఏఈని నిలదీశారు. అనంతరం మాట్లాడుతూ మండలంలోని పాల్తూరు సబ్‌స్టేషన్ పరిధిలో డబ్బులిచ్చుకో.. ట్రాన్స్ ఫార్మర్ తీసుకో అనే శీర్షికన కథనం ఆంధ్రజ్యోతిలో 2021 ఆగస్టు 6వ తేదీన ప్రచురితమైయిందని, దీనిపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ జరిపి జనవరి 2024న పోల్ టూ పోల్ మ్యాన్‌లు అయిన వెంకటేశ్, శంకర్‌ను విధుల నుంచి తొలగించారని, అలాగే గడేకల్లుకు చెందిన పోల్ టూ పోల్ మ్యాన్ మహబూబ్ బాషా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎన్నికల కోడ్ ఉల్లంగించటంతో జిల్లా అధికారులు అతడినీ విధుల నుంచి తొలగించారని తెలిపారు. ప్రభుత్వమే విద్యుత్ ఉద్యోగులను విధుల నుంచి తొలగిస్తే.. ఏఈ వారి ముగ్గురి చేత పనులు చేయిస్తూ అక్రమ వసూళ్లకు వాడుకుంటూ విద్యుత్ వినియోగ దారుల నుంచి వేల రూపాయిలు దండుకుంటున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ తొలగించిన వారితో పనులు చేయించుకోవడంపై నాయకులు మండిపడ్డారు. తాము హెచ్చరించిన ప్రతిసారి ఏఈ ఇక నుంచి వారిని విధుల్లోకి రానివ్వనని చెబుతారని, ఆ తర్వాత వారితో పనులు చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తొలగిన ఉద్యోగులు మాత్రం ప్రతి రోజూ దర్జాగా విధులు చేసి వేతనం లేకున్నా అక్రమ వసూళ్లు చేసుకుంటున్నారని తెలిపారు. వీరిని ముగ్గుర్ని విధులకు రాకుండా దూరంగా ఉంచాలని కోరారు. ఈ విషయమై ఏఈ సత్యం మట్లాడుతూ రేపటి నుంచే వారిని విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోకి రాకుండా చూస్తానని విధులకు దూరంగా ఉంచుతానని తెలిపారు.

పంచాయతీ స్థలంపై వైసీపీ నాయకుడి పెత్తనం

● ఐదేళ్లుగా.. ప్రతినెలా అద్దె వసూలు

యాడికి, జూలై 9: మండలకేంద్రంలోని పంచాయతీస్థలంలో గుజరీ దుకాణ నిర్వాహకుడి నుంచి ఓ వైసీపీ నాయకుడు అద్దె వసూలు చేస్తున్నాడంటూ సోషల్‌మీడియాలో పోస్టు హల్‌చల్ చేస్తుండడం గమనార్హం. స్థానిక సంతమార్కెట్‌లో గల గ్రామ పంచాయతీ స్థలంలో ఒక వ్యక్తి గత ఐదేళ్లుగా గుజరీ దుకాణం నిర్వహిస్తున్నాడు. అప్పటి నుంచి స్థానిక ఒక వైసీపీ నాయకుడు గుజరీ దుకాణ నిర్వాహకుడితో నెలనెలా అద్దె వసూలు చేస్తున్నాడు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఆ అద్దె డబ్బులు గ్రామ పంచాయతీకి చెందేలా చేస్తే బాగుంటుందని సోషల్‌మీడియాలో పోస్ట్ వైరల్ కావడం యాడికిలో చర్చనీయాంశమైంది. దీనిపై ఈఓపీఆర్డీ, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి వెంకటేష్‌ను వివరణ కోరగా తాను ఈ మధ్యనే ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు తీసుకున్నానని, పంచాయతీ స్థలంలో గుజరీ దుకాణం నిర్వహణ, అద్దె వసూలు గురించి మా దృష్టికి రాలేదని, విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి గాయాలు

గుత్తిరూరల్, జూలై 9: మండలంలోని తొండపాడు, నేమతాబాద్ గ్రామాల శివారుల్లో సోమవారం రాత్రి వేర్వేరుగా జరిగిన రోడ్డుప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. యాడికి మండలం పిన్నేపల్లి గ్రామానికి చెందిన నాగార్జున బైక్‌లో గుత్తి నుంచి స్వగ్రామానికి వెళ్తూ.. తొండపాడు గ్రామశివారులో అదుపు తప్పి బోల్తా పడి తీవ్రంగా గాయపడ్డాడు. అదేవిధంగా గుత్తికి చెందిన యువకుడు జయక్రిష్ణ బైక్‌లో గుంతకల్లు మండలం నెలగొండకు బయలుదేరాడు. నేమతాబాద్ గ్రామశివారులోకి రాగానే గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోయింది. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వీరిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నాగార్జునను అనంతపురానికి తరలించారు. ఘటనలపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

గుత్తిలో ముగ్గురికి...

గుత్తి: పట్టణంలో సోమవారం రాత్రి వేర్వేరుగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు యువకులు గాయపడ్డారు. స్థానిక జడ్ వీరారెడ్డి కాలనీకి చెందిన యువకుడు మధు బైక్‌లో వెళ్తూ కేపీఎస్ థియేటర్ సమీపంలో ప్రమాదవశాత్తు అదుపుతప్పి కిందపడి గాయపడ్డాడు. అదే విధంగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఆర్ఎస్‌కు చెందిన అక్షయ్, యంగన్నపల్లి గ్రామానికి చెందిన యోగేంద్ర బైక్‌పై కూర్చొని నిలబెట్టుకుని ఉండగా .. మరోబైక్ వేగంగా వచ్చి ఢీకొంది. ఘటనలో వారిద్దరూ గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అరవకూరు వద్ద ఇద్దరికి..

కూడేరు: మండలంలోని అరవకూరు గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. కూడేరు మండలం కడదరకుంటకు చెందిన సురేంద్ర, మరో వ్యక్తి బైక్‌లలో ఎదురెదురుగా వచ్చి అరవకూరు వద్ద అదుపుతప్పి ఢీకొన్నారు. ప్రమాదంలో ఇద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు .

ఇన్ఫోసిస్ ట్రైనింగ్ పార్ట్‌నర్‌గా గేట్స్

గుత్తి, జూలై 9: ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ అయిన ఇన్ఫోసిస్ ట్రైనింగ్ పార్ట్‌నర్‌గా గేట్స్ కళాశాల ఎంపికైందని, ఈ మేరకు ఒప్పందం కూడా జరిగిందని ఆ కళాశాల కరెస్పాండెంట్ వీకే పద్మావతమ్మ మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా కళాశాలలో ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు ఇన్ఫోసిస్ ట్రైనర్లు వెబ్ డెవలప్‌మెంట్ టెక్నాలజీపై శిక్షణ ఇస్తారన్నారు. ఇందులో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఇన్ఫోసిస్ సంస్థలో ఉద్యోగావకాశాలతో పాటు నగదు బహుమతులను అందజేస్తారన్నారు. కళాశాల ఎండీ రఘునాథరెడ్డి ఇందుకు సంబంధించిన అంగీకార పత్రాన్ని ఐసీటీ అకాడమీ రీజనల్ అధికారి ప్రవీణ్ కుమార్ ద్వారా అందుకున్నారన్నారు. ఈ సంస్థ రామలసీమలో కేవలం నాలుగు కళాశాలలను తమ ట్రైనింగ్ పార్ట్‌నర్‌గా ఎన్నుకుందని చెప్పారు. అందులో గేట్స్ కళాశాల ఉండటం హర్షణీయమని అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సూరయ్య, ఏఓ ఇంతియాజ్‌బాషా, ప్లేస్‌మెంట్ అధికారి తన్వీర్ పాల్గొన్నారు.